

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు


గురువారం

22 జనవరి 2026 పేజీలు : 08




రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

మంత్రి ఆనంకు ఘన స్వాగతం పలికిన టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి



రూ.8.74 కోట్లతో శ్రీ వేదగిరి లక్ష్మీనరసింహస్వామి

# దేవస్థానం అభివృద్ధి

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :**

నెల్లూరు రూరల్ మండలంలోని నరసింహకొండపై వెలసి ఉన్న వేదగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో బుధవారం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వేద పండితులు, దేవాదాయ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు మంత్రికి ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. కోటం రెడ్డి గిరిధర్ రెడ్డి, వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, ఇన్‌చార్జ్ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, కమిషనర్ నందన్‌లతో కలిసి ఆలయ అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ప్రత్యేక విజ్ఞప్తి మేరకు ఆలయ అభివృద్ధికి దేవాదాయ శాఖ నుంచి నిధులు మంజూరు చేస్తున్నామని మంత్రి ఆనం తెలిపారు. నరసింహకొండ ఆలయంలో శ్రీ ప్రసన్న లక్ష్మీ అమ్మవారి

-మిగతా 2లో

స్కానింగ్ సెంటర్లపై తరచూ

# తనిఖీలు చేయండి

అధికారులను ఆదేశించిన కలెక్టర్ హిమాన్షు శుక్లా



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :**

జిల్లాలోని స్కానింగ్ సెంటర్‌లపై సంబంధిత శాఖ అధికారులు తరచూ తనిఖీ చేసి పరిశీలించాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని కలెక్టర్ వారి చాంబర్లో జిల్లా కలెక్టర్, చైర్మన్ జిల్లాస్థాయి మల్టీ మెంబర్ అప్ప్రాప్రియేట్ అథారిటీ అధ్యక్షతన కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. గర్భధారణకు ముందు, గర్భధారణ సమయంలో లింగ నిర్ధారణ నిషేధ చట్టాన్ని జిల్లాలో పటిష్టంగా అమలు చేయాలన్నారు. నూతనంగా ఏర్పాటు చేయనున్న స్కానింగ్ సెంటర్ల విషయంలో దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో కొత్తగా రెండు స్కానింగ్ సెంటర్లు, రిజిస్ట్రేషన్ రెన్యువల్‌కు సంబంధించి మూడు స్కానింగ్ సెంటర్లకు, అదేవిధంగా

-మిగతా 3లో

# 'శ్రీనివాస సదన్' ప్రారంభం

విశిష్ట అతిధిగా విచ్చేసిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్

**నెల్లూరు/వేదాయపాలెం, మేజర్‌న్యూస్ :**



ఆంధ్రప్రదేశ్ పవర్ డిప్లొమా ఇంజనీర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బ్లిస్ హోటల్ సమీపంలో నూతనంగా నిర్మించిన గెస్ట్ హౌస్ 'శ్రీ శ్రీనివాస సదన్'ను బుధవారం విశిష్ట అతిధిగా విచ్చేసిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే.విజయానంద్ చేతుల మీదుగా ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఏపీ ఎస్‌పి డిసిఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్‌తోపాటు పూర్వపు ఏపీ ఎస్పీ డీసీఎల్ సీఎండీలు రంగనాథం, గోపాల్ రెడ్డి, విద్యుత్ సంస్థల డైరెక్టర్స్, చీఫ్ జనరల్ మేనేజర్స్, సూపరింటెండింగ్ ఇంజనీర్స్, డిప్లొమా ఇంజనీర్స్ అసోసియేషన్ ముఖ్య సలహాదారు సుబ్బారావు, రాష్ట్ర అధ్యక్షుడు కే.వీ. శేషారెడ్డి, ట్రస్ట్ చైర్మన్ వి.వి.మహేశ్వర రెడ్డి, రాష్ట్ర సెక్రెటరీ జనరల్ పి.సన్యాసిరావు, కార్య నిర్వాహక అధ్యక్షులు పీ.హుస్సేన్ ఖాన్, ఏపీఎస్పీఈ జేఏసీ కన్వీనర్

-మిగతా 2లో

రాష్ట డీజీపీ, గుంటూరు రేంజ్ ఐజీ,

# నెల్లూరు కలెక్టర్లను కలిసిన ఏఎస్పీ దీక్ష





**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :**

నెల్లూరు టౌన్‌కు నూతనంగా సబ్ డివిజనల్ పోలీసు ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరించిన (అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్) దీక్ష బుధవారం రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ట త్రిపాఠిలను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. అలాగే నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

# రూ.8.74 కోట్లతో శ్రీ వేదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

సమేత శ్రీ గోవిందరాజస్వామి దేవస్థానం పునర్నిర్మాణానికి రూ.2.40 కోట్లు, ధ్యాన మందిరం నిర్మాణానికి రూ.1.35 కోట్లు, పురాణ కాలక్షేప మండపం రూ.కోటి, వాహన పార్కింగ్ సౌకర్యం కోసం రూ.57 లక్షలు, ఆలయ ప్రాంగణంలోని కోనేర్ల వద్ద మరుగుదొడ్లు, స్నాన గదులు రూ.36 లక్షలు, ఇతర కోనేర్ల సమీపంలో మరుగుదొడ్లు, స్నాన గదుల నిర్మాణానికి రూ.36 లక్షలు, అన్నదానం భవన నిర్మాణానికి రూ.2.70 కోట్ల అంచనాలతో త్వరలోనే టెండర్లు పిలిచి ఏడాదిన్నరలోపు పనులను పూర్తి చేస్తామని చెప్పారు. భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు ఆహ్లాదకరమైన వాతావరణంతో సకల సౌకర్యాలతో ఆలయాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేస్తామని చెప్పారు.

**సోలార్ పవర్ ప్రాజెక్టుకు వందెకరాల దేవాదాయ భూములను లీజుకు కేటాయిస్తాం :**

నరసింహకొండ దేవస్థానానికి 1170 ఎకరాల భూములు స్థిరాస్తిగా ఉన్నాయని, ఇవన్నీ కొండ గుట్టలతో నిరుపయోగంగా ఉన్నాయని మంత్రి తెలిపారు. నెల్లూరు కార్పొరేషన్ అభ్యర్థన మేరకు వీటిలో 100 ఎకరాలను లీజుకు కేటాయించి సోలార్ పవర్ ప్రాజెక్ట్ ఏర్పాటుకు సహకరిస్తామని మంత్రి చెప్పారు. ఈ విషయమై ఇప్పటికే మంత్రి నారాయణ, రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి తనతో చర్చించారని చెప్పారు. ప్రాజెక్టు ప్రతిపాదనలను నెల్లూరు కార్పొరేషన్ సిద్ధం చేస్తుందని, ఈ మేరకు ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసేలా కృషి చేస్తామని ఆనం స్పష్టం చేశారు. దేవాదాయ శాఖ నిబంధనల మేరకు ఒక్కో ఎకరాకు సంవత్సరానికి రూ.30 వేల చొప్పున లీజుకు ఇస్తే 100 ఎకరాల ద్వారా ఆలయానికి సంవత్సరానికి రూ.1 కోటి 30 లక్షల ఆదాయం సమకూరుతుందని వివరించారు. నిరుపయోగంగా ఉన్న భూములకు ఆదాయంతో పాటు, సోలార్ పవర్ ప్రాజెక్ట్ ఏర్పాటు వల్ల ప్రయోజనాలు ఉన్నాయని మంత్రి చెప్పారు.

**ఆలయాల అభివృద్ధితో ఆధ్యాత్మిక శోభ**

పురాతన ఆలయాల పునర్నిర్మాణాల ద్వారా నెల్లూరు జిల్లాను ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. జిల్లాలో 57 ప్రసిద్ధ ఆలయాలను సుమారు రూ.78.42 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు. రాష్ట్రంలో ధూప దీప నైవేద్యం పథకం ద్వారా ఐదు వేలకు పైగా ఆలయాలకు ప్రతినెలా రూ.10 వేల చొప్పున అందిస్తున్నామని, నెల్లూరు జిల్లాలో 450 ఆలయాలకు నెలకు రూ.45 లక్షలు అందుతున్నాయని మంత్రి తెలిపారు. అలాగే జిల్లాలోని 112 ఆలయాల అర్చకులకు ప్రతినెల రూ.15 వేల చొప్పున రూ.11.40 లక్షలకు పైగా అందజేస్తున్నామని, వేద విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ప్రతినెల రూ.3 వేల సంభావన అందిస్తున్నామని పేర్కొన్నారు.

**అంగరంగ వైభవంగా గోదావరి పుష్కరాలు నిర్వహిస్తాం**

2027లో జరిగే గోదావరి పుష్కరాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ఇప్పటినుంచే సన్నద్ధమవుతోందని, సీఎం చంద్రబాబు నాయుడు ఇప్పటికే దిశా నిర్దేశం చేశారని మంత్రి తెలిపారు. పుష్కరాల సందర్భంగా 32 పెద్ద ఆలయాల అభివృద్ధికి రూ.37 కోట్లు కేటాయించామని, గోదావరి పరివాహక ప్రాంతంలోని సుమారు 390 ఆలయాలను సుందరంగా ముస్తాబు చేయనున్నట్లు చెప్పారు. 2028లో జరిగే కృష్ణా పుష్కరాలకూ సిద్ధమవుతున్నామని వెల్లడించారు.

ఈ సందర్భంగా కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ.. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నప్పటికీ నరసింహకొండ ఆలయ అభివృద్ధికి గత ఏడేళ్లుగా అనేక ప్రయత్నాలు చేసినా నిధులు మంజూరు కాలేదన్నారు. అడిగిన వెంటనే నరసింహస్వామి ఆలయ అభివృద్ధికి రూ.8.70 కోట్లు మంజూరు చేసిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి నెల్లూరు రూరల్ ప్రజల తరఫున, శాసనసభ్యుల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఇన్‌చార్జ్ మేయర్ రూప్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. సోలార్ పవర్ ప్రాజెక్ట్ ఏర్పాటుకు 100 ఎకరాల దేవాదాయ శాఖ భూములను లీజుకు కేటాయించేందుకు అంగీకరించిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నెల్లూరు నగర కార్పొరేషన్‌కు ప్రతినెలా సుమారు మూడు కోట్ల రూపాయల మేర విద్యుత్ ఛార్జీలు భారం అవుతున్నాయని, దీనికి పరిష్కారంగా మంత్రి పొంగూరు నారాయణ, ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సూచనల మేరకు సోలార్ పవర్ ప్రాజెక్ట్ ఏర్పాటుకు కార్పొరేషన్ ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా విద్యుత్ ఖర్చులు తగ్గడంతో పాటు నగర ప్రజలకు ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఆలయాల అభివృద్ధికి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చేస్తున్న కృషి అద్భుతమని ప్రశంసించారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ రీజనల్ జాయింట్ కమిషనర్ ఆజాద్, జిల్లా దేవాదాయ శాఖ అధికారి కోవూరు జనార్దన్ రెడ్డి, ఆర్డీవో అనూష, ఆలయ చైర్మన్ ఆలయ ఇందూపూరు అచ్యుత శంకర్ రెడ్డి, ఈవో వేమూరు గోపి, టిడిపి నాయకులు ఇందూపూరు శ్రీనివాసులురెడ్డి, మండల పరిషత్ అధ్యక్షుడు బూడిద విజయ్ కుమార్, క్లస్టర్ ఇంచార్జ్ జలదంకి సుధాకర్, రూరల్ ఎమ్మెల్యే కార్యాలయం మండల ఇంచార్జ్ వేమిరెడ్డి సురేంద్ర రెడ్డి, ఇంచార్జ్ దాట్ల చక్రవర్ధన్ రెడ్డి, మండల కన్వీనర్ పముజుల ప్రదీప్, దేవరపాలెం సర్పంచ్ వేమిరెడ్డి అశోక్‌రెడ్డి, ఎంపీటీసీ గోళ్ళ ఉదయ్ భాస్కర్, జడ్పీ కోఆప్షన్ మెంబర్ అలాబక్షు, మండల కో ఆప్షన్ మెంబర్ మీరామోహిద్దీన్, శ్రీ వేదగిరి లక్ష్మీనరసింహా స్వామి దేవస్థానం కమిటీ సభ్యులు ముత్యం శెట్టి శీనయ్య, చెరుకూరు సింహాద్రి, మురళి, దుబ్బుగుంట కిష్టయ్య, తోడేటి మురళి, నాయకులు వేమిరెడ్డి నారాయణ రెడ్డి, తాటిపర్తి బాబు, సుధాకర్ రెడ్డి, వెంకటేష్, గుంజి అంకుల్ తదితరులు పాల్గొన్నారు.



# 'శ్రీనివాస సదన్' ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

ఎం.వీ. రాఘవ రెడ్డి, అసోసియేషన్ నాయకులు, డిప్లొమా ఇంజనీర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు, ట్రాన్స్‌కో, జెన్‌కో, డిస్కామ్ నాయకులు, రాష్ట్రం నలుమూలల నుండి డిప్లొమా ఇంజనీర్స్ అసోసియేషన్ సభ్యులు హాజరయ్యారు. ఆనంతరం అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కే.వీ.శేషారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న కే.విజయానంద్ మాట్లాడుతూ.. రాష్ట్ర విద్యుత్ సంస్థలో డిప్లొమా ఇంజనీర్లు ఎంతో ఐకమత్యంగా, క్రమశిక్షణతో, కష్టపడి పనిచేస్తారని తెలిపారు. పవిత్ర తిరుపతి శ్రీవారి సన్నిధిలో ఇలాంటి చక్కటి గెస్ట్ హౌస్ (అతిథి గృహం) ఆధునాతన సౌకర్యాలతో నిర్మించడం ఎంతో సంతోషకరమని, రాష్ట్రంలో ఉన్న విద్యుత్ ఉద్యోగులందరికీ ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. అలాగే పవర్ డిప్లొమా ఇంజనీర్స్ అసోసియేషన్‌ను స్థాపించి 50 సంవత్సరాలు పూర్తి చేసుకుని గోల్డెన్ జూబ్లీలోకి అడుగుపెట్టిన శుభ సందర్భంగా నాయకులు, కార్యవర్గ సభ్యులకు పేరుపేరునా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. డిప్లొమా ఇంజనీర్లకు సంబంధించిన సమస్యలను సానుకూలంగా పరిష్కరిస్తామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. రాష్ట్రంలో అందరూ కష్టపడి పనిచేసి విద్యుత్ వినియోగదారులకు నాణ్యవంతమైన సేవలందించాలని, విద్యుత్ సంస్థను లాభాల బాటలో నడిపించాలని సూచించారు. అనంతరం చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎల్. శివశంకర్ మాట్లాడుతూ.. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన తిరుమల తిరుపతి పుణ్య క్షేత్రంలో శ్రీ శ్రీనివాస సదన్ పేరిట ఆధునాతన భవనాన్ని నిర్మించినందులకు అభినందనలు తెలుపుతూ,ఇది అందరికీ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు.విద్యుత్ ఉద్యోగులంతా సోలార్ ఎనర్జీని ప్రమోట్ చేసి పర్యావరణ పరిరక్షణకు నడుం కట్టాలని పిలుపునిచ్చారు. పూర్వపు సీఎండీ రంగనాథం మాట్లాడుతూ.. డిప్లొమా ఇంజనీర్లు మేనేజ్‌మెంట్‌కు ఎన్నో మంచి సలహాలిచ్చి సంస్థల పురోభివృద్ధికి ఎంతో పాటు పడ్డారని ప్రశంసించారు. ఇలాగే కష్టపడి వినియోగదారులకు మంచి సేవలు అందించాలని కోరారు. పూర్వపు సీఎండీ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. డిప్లొమా ఇంజనీర్లతో తనకు ఎంతో అనుబంధం ఉందని తెలిపారు. సంస్థలను మనం కాపాడినప్పుడు, ఆ సంస్థలే మనల్ని కాపాడతాయని తెలిపారు. ఇంత మంచి బిల్డింగ్ నిర్మించిన ఏపీ పవర్ డిప్లొమా ఇంజనీర్స్ అసోసియేషన్ నాయకులకు అభినందనలు తెలియజేసారు. అసోసియేషన్ ముఖ్య సలహాదారు సుబ్బారావు మాట్లాడుతూ.. డిప్లొమా ఇంజనీర్స్ అందరూ సంయుక్తంగా కష్టపడి పనిచేస్తూ వినియోగదారులకు సంతృప్తికరమైన సేవలందించాలని, మన విద్యుత్ సంస్థలను దేశంలోనే అగ్రగామి సంస్థలుగా నిలబెట్టడానికి కృషి చేయాలని కోరారు. ఇంతటి మహత్తర పుణ్య క్షేత్రంలో నిర్మించుకున్న ఈ నూతన భవనం అందరికీ ఉపయోగపడే వేదికగా మారాలని ఆకాంక్షించారు. బిల్డింగ్ నిర్మాణానికి సహకరించిన సభ్యులకి, ఆఫీస్ బేరర్లకు, దాతలకు ధన్యవాదాలు తెలిపారు. 'శ్రీనివాస సదన్' ప్రారంభోత్సవం.. అలాగే టెక్నికల్ డైరీ ఆవిష్కరణ కార్యక్రమం, ఎంతో మంచి వాతావరణంలో, క్రమశిక్షణతో నిర్వహించబడిన విధానం నిజంగా ప్రశంసనీయమని హర్షం వ్యక్తం చేశారు. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కే.వీ.శేషారెడ్డి మాట్లాడుతూ.. అసోసియేషన్ బిల్డింగ్‌ను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేసుకోవడం ఎంతో అదృష్టమని, ఇది డిప్లొమా ఇంజనీర్స్ అసోసియేషన్ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ రోజని తెలియజేశారు. కే.విజయానంద్ ఉద్యోగుల పక్షపాతి అని, ఉద్యోగుల అనేక సమస్యలను సానుకూలంగా పరిష్కరించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. తిరుపతిలోని బిల్డింగ్ కమిటీ చైర్మెన్ సాయి సుధాకర్, సెక్రెటరీ నాగరాజా, ట్రెజరర్ చంద్ర శేఖరం, సివిల్ ఇంజనీర్ చంద్రశేఖర్ ఎంతో శ్రమించి, అందరి సహకారంతో శ్రీనివాస సదన్ అతిథి గృహాన్ని నిర్మించారని తెలిపారు. అలాగే కాంట్రాక్టర్ గంగాధర నాయుడు ఎలాంటి లాభాపేక్షతో కాకుండా, అసోసియేషన్ మీద ఉన్న అభిమానంతో ఇంత చక్కటి నాణ్యమైన బిల్డింగ్‌ను నిర్మించి ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. అసోసియేషన్ రాష్ట్ర సెక్రెటరీ జనరల్ సన్యాసి రావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉన్న డిప్లొమా ఇంజనీర్లందరూ ఎంతో కష్టపడి పైసాకు పైసా కూడబెట్టి ఈ బిల్డింగ్‌ను కట్టారని తెలిపారు. డిప్లొమా ఇంజనీర్లందరూ ఇంకా ఎంతో కష్టపడి ఈ సంస్థల అభివృద్ధికి, రాష్ట్ర అభివృద్ధికిపాటు పడతారని తెలియజేశారు. ఇంక్రిమెంట్స్‌లో జూనియర్ ఇంజనీర్స్‌లకు, అసిస్టెంట్ ఇంజనీర్స్‌లకు మధ్యనున్న అధిక వ్యత్యాసాన్ని తగ్గించాలని, ఖాళీగా ఉన్న జూనియర్ ఇంజనీర్స్ పోస్టులకు నియామకాలు జరపాలని, జూనియర్ ఇంజనీర్స్‌ను అసిస్టెంట్ ఇంజనీర్స్‌గా పదోన్నతులు కల్పించడానికి కొత్త పోస్టులు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయానంద్‌ను అభ్యర్థించారు. ట్రస్ట్ చైర్మెన్ మహేశ్వర రెడ్డి మాట్లాడుతూ.. డిప్లొమా ఇంజనీర్స్ అసోసియేషన్ ఆస్తులన్నీ ఏపీ పీడీఈ ట్రస్ట్ ద్వారా క్రమశిక్షణతో పరిరక్షిస్తూ ఉంటామని, గోల్డెన్ జూబిలీ సందర్భంగా సమాజ సేవలో భాగంగా, రక్తదాన శిబిరాలను, ఆన్నదానం, అనాథ, వృద్ధాశ్రమాలకు దుస్తుల పంపిణీ వంటి కార్యక్రమాలను త్వరలో చేపట్టబోతున్నామని తెలిపారు. చివరగా రాష్ట్ర డిప్యూటీ సెక్రెటరీ జనరల్ బీ.కే. మిశ్రా వందన సమర్పణలో భాగంగా అసోసియేషన్ బిల్డింగ్ నిర్మాణానికి సహకరించిన ప్రతీ ఒక్కరికీ, తిరుపతి జిల్లా.. ఎస్పీడీసీఎల్ కంపెనీ సభ్యులకు, అలాగే టెక్నికల్ డైరీ ఆవిష్కరణకు విచ్చేసి తమ సమయాన్ని కేటాయించినందుకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్‌కు.. ముఖ్య అతిథులుగా విచ్చేసిన విద్యుత్ అధికారులకు, సిస్టర్ యూనియన్/అసోసియేషన్ నాయకులకు, రాష్ట్ర నలుమూలల నుంచి విచ్చేసిన డిప్లొమా ఇంజనీర్స్ అసోసియేషన్ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.



# ఆలయాల అధ్యాత్మికతకు అండగా మంత్రి ఆనం

- ఆత్మకూరులో వందలాది ఆలయాలకు నిధులు
- ఆనం సారధ్యంలో దూసుకెళుతున్న దేవాదాయశాఖ

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆలయాల ఆధ్యాత్మికతకు రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నిలిచారని, ఆయన సారధ్యంలో దేవాదాయశాఖ దూసుకెళుతుందని, ఆయన తన శాఖలో నూరుశాతం విధులను విజయవంతంగా నిర్వహిస్తున్నారని సర్వత్రా కొనియాడుతున్నారు. తాజాగా ఆత్మకూరు నియోజకవర్గంలోని అన్నిమండలాల్లో దాదాపు 100కు పైగా ఆలయాలకు ఐదులక్షల రూపాయలవంతున నిధులు మంజూరుచేయడంతోపాటు అర్చకులకు నెలకు 10వేల రూపాయల వంతున వేతనాలను పెంచుతూ ఉత్తర్వులు ఇచ్చారు. కూటమి ప్రభుత్వంలో ఆనం మంత్రిత్వంతో ఆ శాఖ నిర్వహణలో అనేక మార్పులు, సంస్కరణలు, నూతన నిర్ణయాలతో పరిస్థితి పూర్తిగా మారింది. ప్రభుత్వమే దేవాలయాల పరిరక్షణను బాధ్యతగా తీసుకొంది. వైసిపి హయాంలో భ్రష్టుపట్టిన ఆలయాలను కూటమి సర్కార్ ప్రక్షాళనకు చర్యలు చేపట్టింది. భక్తుల మనోభావాలకు తోడుగా ధూపధీప నైవేద్యపథకం(డిడిఎన్ఎస్) తెచ్చారు. ఈపథకం పటిష్టంగా ఆలయాల నిర్వహణకు తోడైంది. ఈపథకంద్వారా ఇప్పటివరకు 321 ఆలయాలకు డిడిఎన్ఎస్ మంజూరు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 70నియోజకవర్గాల్లో ఈపథకం విస్తరించారు. గత పాలకులు హయాంలో నిర్లక్ష్యానికి గురైన నైవేద్యాలకు నోచుకోని ఎన్నో ఆలయాలకు ఆనం రామనారాయణరెడ్డి చొరవతో పురుజ్జీవనం పొందుతున్నాయి. సమాజహితానికి సంకేతంగా కామన్‌గుడ్‌ఫండ్ అమలులోకి తెచ్చారు. కేవలం భక్తుల అవపరాలకు మాత్రమే కాకుండా ఆలయాల అభివృద్ధి, మౌళికవసతులు అభివృద్ధికి కేంద్రబింధువుగా కామన్‌గుడ్‌ఫండ్ ఉపయోగపడుతుంది. 133సిజిఎఫ్ పనులకు 106.62కోట్ల రూపాయలు మంజూరు చేశారు. 76నియోజకవర్గాలకు వర్తిస్తుంది. 21జిల్లాల్లో డిడిఎన్ఎస్ పథకం 25జిల్లాల్లో సిజిఎఫ్ పథకం ప్రయోజనకరంగా ఉంది. ఆనం రామనారాయణరెడ్డి దేవాదాయశాఖామంత్రి పదవి చేపట్టినప్పటినుండి ఎన్నెన్నో మార్పులు తెచ్చారు. ఆలయాల అర్చకుల వేతనాలు పెంచుతూ ఉత్తర్వులు జారీచేయగా 2260 కుటుంబాలకు వేతనపెంపుతో లాభం చేకూరింది. డిడిఎన్ఎస్ పథకంద్వారా 50వేల లోపు ఆదాయం ఉన్న ఆలయాల్లో పనిచేసే అర్చకులకు ఇచ్చే 5వేల రూపాయలను 10వేలకు పెంచారు. దాంతో 5202కుటుంబాలు లబ్దిపొందుతున్నారు. ఆలయాల ఆగమ, మతపరమైన వ్యవహారాల్లో పూర్తిస్వతంత్రత కల్పిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. ఆలయవారసత్వాన్ని కాపాడడం, పునరుద్ధరణకోపం ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటుచేశారు. ప్రతి ఆలయ ట్రస్ట్ బోర్డులో ఒక బ్రాహ్మణుడు, ఒక నాయీబ్రాహ్మణుడు తప్పనిసరిగా చేర్చేలా ఇద్దరి సభ్యుల పెంపు నిబంధనలు రూపొందించారు. ఆలయా ల్లో పనిచేసే నాయీబ్రాహ్మణుల కనీసవేతనాన్ని 25 వేల రూపాయలకు పెంచారు. వేదవిద్య అభ్యశించిన నిరుద్యోగులకు సంభావనానిధిగా నెలకు 3వేల రూపాయలు ఆర్థికపసాయమందిస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా 600మంది లబ్దిపొందుతున్నారు. ఉత్సవాలు, పండుగల సందర్భంగా భక్తులకు మరింతగా మెరుగైన సైకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకున్నారు. శాఖలోని అధికారులు, కార్యనిర్వహణాధికారులు పనితీరుమీద భక్తులనుండి ఫీడ్‌బ్యాక్ తీసుకునే విధంగా ఏవిఆర్ఎస్ వ్యవస్థను ప్రారంభించారు. ఇలా ఎన్నెన్నో నిర్ణయాలు, మార్పులు, సంస్కరణలు ఈ ప్రభుత్వ సమర్ధపాలనకు, బాధ్యతా యుతమైన సేవలకు బలమైన అడుగుగా మంత్రి ఆనం చెబుతున్నారు. ఈనిర్ణయాలు ఆనం నిబద్ధతకు, సమర్ధతకు నిదర్శనంగా జనా లు అభిప్రాయపడుతున్నారు. వైసిపి విధ్వంపం నుండి అభివృద్ధి వికాసం వైపు కూటమి ప్రభుత్వం కొనసాగుతోంది. గత పాలనలో ఆలయాలపై దాడులు, పూజారులపై పలుచోట్ల దాడులు, హిందువుల మనోభావాలను తుంగలో త్రొక్కడం, హుండీల దోపిడీ జరగ్గా ప్రసాదాల్లో బొద్దింకలు, చిడతలు, అంటూ పుకార్లు పుట్టిస్తున్నారని, నాడు దేవాలయాలకు వైసిపి రంగులు వేశారని, రధాలు తగులబెట్టడం, పవిత్రమైన తిరుమలలో అన్య మతస్థులకు పెద్దపీటవేయడం, గ్రామగ్రామాన మత మార్పిడీలు తదితర అంశాలు ఆలయ సంస్కృతిని పూర్తిగా కలుషితం చేశాయని పలు వురు వ్యాఖ్యానిస్తున్నారు. కూటమి ప్రభుత్వం దేవాలయాలను కేవలం మతపరంగానేకాకుండా మన సంస్కృతీ సాంప్రదాయాలకు అనుగుణంగా నిలిపేందుకు కృషి జరుగుతుంది. భవిష్యత్తు మరింత ఆశాజనకంగా ఉంటుందని అభిప్రాయ పడుతున్నారు. రాష్ట్రంలో దేవాదాయశాఖలో మార్పులు ఆనం కృషికి, చిత్తశుద్ధికి, ఆయన సమర్ధతకు నిదర్శనాలని కూడా సర్వత్రా వ్యాఖ్యానిస్తున్నారు.



## ఉప్పలను దీవించిన ఆలయ అర్చకులు

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** మండలంలోని సోమశిల గ్రామంలోని మాజీ సర్పంచ్, మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, శ్రీ కామాక్షి సమేత సోమేశ్వర ఆలయ ధర్మకర్త ఉప్పల విజయ్‌కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శ్రీ కామాక్షి సమేత సోమేశ్వరాలయ అర్చకులు రామకృష్ణ శర్మ, రామాలయం దేవస్థాన అర్చకులు శశికళాధర్ శర్మ, సుబ్రహ్మణ్యం స్వామి దేవస్థానం ఆలయ అర్చకులు కొండయ్యశర్మ ఉప్పల విజయ్‌కుమార్ దంపతులను ఘనంగా సన్మానించారు. రాజకీయాల్లో ఉన్నత పదవులు పొందాలని ఉప్పలను దీవించారు.

## మూడు పాఠశాలలను తనిఖీ చేసిన ఎంఈఓ

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** అనంతసాగరం మండలం ఉప్పలపాడు గ్రామంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను బుధవారం ఎంఈఓ 2 కాటంరెడ్డి ప్రభాకర్ రెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉప్పలపాడు ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో కలిసి ప్రార్థన హాజరయ్యారు. విద్యార్థుల వర్క్ బుక్ లను పరిశీలించారు. పదవ తరగతి విద్యార్థుల వంద రోజుల ప్రణాళిక స్టడీ అవర్స్ ను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## స్కానింగ్ సెంటర్లపై తరచూ తనిఖీలు చేయండి



(మొదటి పేజీ తరువాయి)

పర్మిషన్ మోడిఫికేషన్ సంబంధించి 7 స్కానింగ్ సెంటర్‌ల కు కమిటీ ఆమోదం తెలిపిందన్నారు. అదేవిధంగా అసిస్టెంట్ రీప్రొడ క్టివ్ టెక్నాలజీ (సాంకేతిక సహాయ పునరుత్పాదన సెంటర్లు)కి సంబం ధించి మూడు సెంటర్లకు కమిటీ ఆమోదం తెలిపింది. సమావేశంలో జిల్లా వైద్య శాఖ అధికారిణి డాక్టర్ సుజాత, పోలీసు శాఖ నుంచి టీవీ సుబ్బారావు, ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ ఆండాళ్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధి కవిత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రేషన్‌కార్డులు, ఫించన్ల కోసం ఎదురుచూపులు

- ప్రభుత్వం నుండి విడుదల కాని ఉత్తర్వులు
- నిబంధనలు సడలించిఅర్హులందరికీ న్యాయం కోరుతున్న జనాలు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** నూతనంగా రేషన్‌కార్డులు, వివిద రకాల పెన్షన్లకు అర్హులైన వారు ప్రభుత్వ ఆదేశాలు, ఉత్తర్వులకోసం ఎదురు చూస్తున్నారు. దరఖాస్తులు చేసుకోవాలంటూ సోషల్‌మీడియాలో అప్పుడప్పుడూ కన్పిస్తుందేకానీ ఇంకా ప్రభుత్వం తగిన ఉత్తర్వులివ్వలేదు. అర్హతల నియమావళిని కూడా విడుదల చేయలేదు. అయితే వివిద పెన్షన్లు, రేషన్ కార్డులు, సంక్షేమకార్యక్రమాల మంజూరులో అర్హులందరికీ న్యాయం చేయాలని, గతప్రభుత్వంలోఉన్న నిబంధనలను సడలించాలని వివిద వర్గాల ప్రజలు కోరుతున్నారు.గత ప్రభుత్వ నిర్ణయాలు అమలు చేస్తే ఇబ్బందికరమని కొందరు, కొన్ని నిర్ణయాలు అమలుచేయకుంటే ఇబ్బందికరమని మరికొందరు అభిప్రాయపడ్డారు. 20సంవత్సరాలకు క్రితం ప్రభుత్వం డిఫారం పట్టాగా రైతులకు ఇచ్చిఉంటే అలాంటివారికి ఫ్రీహెూల్డ్ అంటూ వైసిపి ప్రభుత్వం పలువురు రైతులకు ఫ్రీహెూల్డ్ అంటూ సర్టిఫికేట్లు పంపిణీ చేశారు. ఈ సర్టిఫికేట్ ద్వారా ఆ భూములను విక్రయించుకోవచ్చని, రిజిస్టర్ చేసుకోవచ్చని నిర్ణయించారు. దాదాపు ఏడాదిక్రితం ఈ పర్టిఫికేట్లు ఇవ్వడంతోపాటు ఆన్‌లైన్‌లో ఆయా పొలాలకు సంబంధించి గత ఏడాది ఫ్రీహెూల్డ్ చేయబడిందని నమోదు చేశారు. కానీ తీరా చూస్తే ఈ నూతన ప్రభుత్వం ఫ్రోహెూల్డ్ అంశాన్ని పెండింగ్‌లో ఉంచింది. దాంతో ఆ సర్టిఫికేట్లు పొందిన రైతులు తీవ్ర నిరాశకుగురై ఆవేదన చెందుతున్నారు. తమకు 20సంవత్సరాలకు ముందు ఇచ్చిన డిఫారం పట్టాలు శాశ్వత పట్టాలుగా మారనున్నాయని సంబరపడ్డ రైతులు దిగాలు చెందిన ఉన్నారు. ప్రభుత్వం ఈవిషయమై పరిశీలించిన కొత్తగా ఇవ్వకున్నా ఇప్పటివరకు ఇచ్చిన ఫ్రీహెూల్డ్ అంటూ సర్టిఫికేట్లు ఇచ్చివారికి చెల్లుబాటు అయ్యేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకొని న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు.

### ఫించన్లకు గత ప్రభుత్వ నియమాలు పాటించవద్దు

వివిద రకాల పెన్షన్ల కొనసాగింపు, మంజూరుకు గత వైసిపి ప్రభుత్వ నియమాలు అమలుచేయవద్దని, చాలామంది తీవ్రంగా నష్టపోతారని అనేకమంది పెన్షనర్లు, పెన్షన్‌కు అర్హులైనవారు కోరుతున్నారు. గత ప్రభుత్వం దారిద్ర్యరేఖకు దిగువనున్న రైస్‌కార్డుదారులందరూ అర్హులు కాగా విద్యుత్ వినియోగం నెలకు 300 యూనిట్లు కన్నా అధికంగా ఉందని, ఇంటికొలతలు అధికంగా ఉన్నాయని, నాలుగుచక్రాల వాహనాలున్నాయని, కుటుంబసభ్యులు ఆదాయపన్నులు చెల్లిస్తున్నారంటూ అనేకమందిని అనర్హులుగా చేసి పెన్షన్‌లు రద్దుచేశారు. అర్హులు నూతనంగా దరఖాస్తులు చేసుకునే అవకాశం లేకుండా చేశారు. దాంతో అందరూ లబోదిబో అంటూ తీవ్ర ఆవేదనకు గురికాగా పెన్షన్లను రద్దుచేసి పలువురికి వైసిపి ప్రభుత్వం అన్యాయం చేస్తుందంటూ తెలుగుదేశం నాయకులు గగ్గోలు పెట్టారు. కాగా రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన తెలుగుదేశం ప్రభుత్వం అదే నియమాలను అమలుచేయనుందని, అనర్హులంటూ పలువరి పెన్షన్లకు ముప్పురానుందని, కొత్తగా పెన్షన్ల మంజూరుకు గత నిర్ణయాలు, నియమాలు పాటించనున్నారన్న ప్రచారం జోరుగా సాగుతోంది. గత నిర్ణయాలు అమలు ఉంటుందా లేదా, తాజా నిర్ణయాలా అనేది ప్రభుత్వం నుండి సచివాలయాకు ఇంకా ఎలాంటి ఆదేశాలు అందలేదంటున్నారు. ఏదేమైనా అర్హులకు నియమావళి అంటూ రైస్‌కార్డుదారులకు నూతన పెన్షన్లు మంజూరుకాకున్నా, ప్రస్తుతం ఉన్న పెన్షన్లు రద్దయినా అనేకమంది నష్టపోయేపరిస్థితి, ఆందోళనకుగురయ్యే పరిస్థితి, అలజడి చెలరేగే పరిస్థితి ఉంటుందని, ప్రభుత్వం పునరాలాలోచించి గతంలో తెలుగుదేశం అమలుచేసిన నియమావళినే ప్రాతిపదికన తీసుకోవాలని, వైసిపి నియమాలు అమలుచేయరాదని, సాధారణ,మధ్య తరగతి కుటుంబాలవారు కూడా విద్యుత్ 300యూనిట్లకన్నా అధికారంగా వినియోగించుకునే పరిస్థితి ఉంటుందని, బిడ్డలు చదువుకుంటూ కనీస అవసరాలను వాడుకూటుంటారని, అలాంటివారిని గమనించాలని, ఆంక్షలపేరుతో పెన్షన్లు రద్దుచేయారాదని అనేకమంది కోరుతున్నారు.

### టిడ్కోగృహాలు మంజూరైనవారికి పట్టాలివ్వాలి

గతంలో తెలుగుదేశం ప్రభుత్వహయాంలో నిర్మించిన టిడ్కోగృహాల నిర్మాణాలను పూర్తిచేసి లాటరీ విధానంలో లబ్దిదారులకు కేటాయించారు. గత వైసిపి ప్రభుత్వం వాటిని గురించి పట్టించుకొనకుండా ఎన్నికలు సమీపించే పరిస్థితిలో మళ్ళీ గృహాలను కేటాయించారు. అయితే ఆత్మకూరులో చూస్తుంటే 1050 గృహాలు కాగా ఇప్పటివరకు ఐదారువందలమంది అక్కడకు నివాసాలు మార్చుకున్నారు. గతంలో చెప్పిన విధంగా అక్కడ గుడి, చర్చి, మశీదు, పార్కు, స్కూలు, అంగన్‌వాడీ కేంద్రం తదితరాలను ఏర్పాటు చేస్తామని తెలుగుదేశం ప్రభుత్వం ప్రకటించారు. పార్కుకు సంబంధించి మెటీరియల్ కూడా అక్కడకు చేర్చారు. అనంతరం వచ్చిన వైసిపి ప్రభుత్వం వాటి గురించి ఆలోచించిన పాపానపోలేదు. కాగా కొన్ని గృహాలు ఖాళీలుండగా అర్హులు కొందరు దరఖాస్తు చేసుకున్నారు. విఆర్వో, కమీషనర్, ఆర్డీవోల అర్హులుగా ఆమోదించి ఫైనల్‌గా జాయింట్ కలెక్టర్‌కు ప్రాతిపాదించగా అక్కడ కూడా ఆమోదం పొంది గృహాలు మంజూరయ్యాయి. అయితే వారికి పట్టాలిచ్చే సమయానికి రాష్ట్రంలో ప్రభుత్వం మారింది. పట్టాపుస్తకాలపై గత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఫోటోలున్నాయని అధికారులు నిలిపివేశారు. ఈ ప్రభుత్వం ఆపాస్‌బుక్‌లను మార్చి లబ్దిదారులకు పట్టాలివ్వాలని కోరుతున్నారు. ఈవిషయమై ప్రభుత్వం సత్వర నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నారు.

## మొండి బకాయి దారుల ఆస్తులు జప్తు చేయండి : కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ స్థానిక మూలాపేట పట్టణ ఆరోగ్య కేంద్రం ప్రాంగణం లో రెవెన్యూ విభాగం అధికారులతో బుధవారం సమీక్షించారు. నగరపాలక సంస్థకు 10వేల రూపాయలకు పైన ఆస్తి పన్ను బకాయిలు ఉన్న మొండి బకాయి దారుల నివాస ప్రాంతాలకు ప్రత్యక్షంగా వెళ్లి కలవాలని ఆదేశించారు. మొండి బకాయి దారుల నుంచి పూర్తిస్థాయిలో పన్నులు వసూలు చేసేందుకు అవసరమైన అన్ని కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. మొండి బకాయి దారులకు సంబంధించిన కుళాయి కనెక్షన్లు, డ్రైనేజ్ కనెక్షన్లు తొలగించేందుకు, ఆస్తులు జప్తు చేసేందుకు వెనకాడ వద్దని కమిషనర్ రెవెన్యూ విభాగం అధికారులను ఆదేశించారు. నిర్దేశించిన సమయానికి మొండి బకాయిదారుల నుంచి 100శాతం పన్నులు వసూలు చేసేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని, వార్డు సచివాలయ అడ్మిన్ కార్యద ర్శులను సమన్వయం చేసుకుంటూ లక్ష్యాలను సాధించాలని కమిషనర్ సూచించారు. ఈ సమావేశంలో నెల్లూరు నగరపాలక సంస్థ యస్.ఈ.రహంతుజాని, టిపిఆర్ఓ వాసు బాబు, రెవెన్యూ అధికారులు సమ్మద్, శ్రీనివాసులు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు చినబాబు, లోకనాథం, శ్రీనివాసులు, కృపాకర్, శరత్ బాబు, పరుచూరి శీనయ్య, సిహెచ్ రవి, వరప్రసాద్, కార్తీక్ రెడ్డి, కార్యదర్శులు పాల్గొన్నారు.

## కూలీల పని హక్కును కాపాడుకోవాలని ఇంటింటి ప్రచారం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** గ్రామీణ ప్రాంతాలలోని కూలీల పని హక్కును కాపాడు కోవాలని కోరుతూ 4వ రోజు సీపీఎం ఇంటింటి ప్రచారంలో భాగంగా నెల్లూరు రూరల్ మండలం లోని దొంతాలి గ్రామంలో ప్రచారం కొనసా గింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డివైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న మాట్లాడుతూ.. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి విబిజి రాంజీ చట్టం చేయడంతో కూలీలు తమ పని హక్కును కోల్పోతున్నారని పెట్టుబడిదారులకు కూలీల శ్రమను చవకగాదోచిపెట్టేందుకోసం ఈ చట్టం తెచ్చి నిధులు తగ్గించారని అంటే ఈ చట్టాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. బడా పెట్టుబడిదారుల ఒత్తిడితోనే కేంద్ర ప్రభుత్వం గ్రామీణ పట్టణ ప్రాంతాల కూలీలకు హక్కుగా ఆసరాగా ఉన్న ఎన్ఆర్ఈజీఏ చట్టాన్ని రద్దు చేసి విబిజి రామ్‌జి చట్టం తెచ్చారని దీనితో గ్రామీణ ప్రాంతాల నుంచి వలసలు పెరిగే ప్రమాదం ఉందని కాబట్టి విబిజి రాంజీ చట్టాన్ని రద్దుచేసి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా సెక్రటేరియట్ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు ఆలూరు తిరుపాలు, మండల కార్యదర్శి పూడిపర్తి జనార్ధన్, సభ్యులు యంవి రమణ, ఫాదర్తి మస్తానయ్య, జానా లక్ష్మి ప్రసాద్, గుంటి నాగరాజు, గుడి రవీంద్ర, శ్రీపతి వెంకయ్య, శ్రీపతి దయాకర్ శ్రీపతి వెంకట శేషయ్య, విడిగుంట భాస్కర్, రుద్రపాటి సుధాకర్,జడ వెంకటేశ్వర్లు, గుంటి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో మెగా రక్తదానశిబిరం




రక్తదానశిబిరాన్ని ప్రారంభిస్తున్న ఈఈ భానునాయక్



ఈఈ భానునాయక్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలో బుధవారం ఎస్‌పిడిసిఎల్ ఆత్మకూరు డివిజన్ విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో మెగా రక్తదానశిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.భానునాయక్ ప్రారంభించారు. డివిజన్ పరిధిలోని 150మంది సిబ్బంది రక్తదానం చేశారు. ఈసందర్భంగా భానునాయక్ ప్రసంగిస్తూ విద్యుత్‌శాఖ జిల్లా సూపర్నెంట్ ఇంజనీర్ కె.రాఘవేంద్రం సూచనలతో ఈకార్యక్రమం నిర్వహించామన్నారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని, ఆపదలో ఉన్న క్షతగాత్రులకు ప్రాణదానమవుతుందన్నారు. ప్రతి ఒక్కరూ నిలుగునెలలకొకదపా రక్తదానం స్వచ్ఛందంగా చేయాలని ఆయన కోరారు. గతంలో తాను పనిచేసిన పలుచోట్ల రక్తదానం చేయించామని, ఆత్మకూరులో ప్రప్రధమంగా శిబిరం ఏర్పాటు చేసి రక్తదానం చేయించామన్నారు. తమ ఉద్యోగుల సహకారంతో ఈశిబిరాన్ని విజయవంతంగా నిర్వహించామని ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమానికి స్వచ్ఛందసంస్థ ప్రతినిధి తిరుపాలు హాజరయ్యారు. ఈ శిబిరంలో ఉదయగిరి, కలిగిరి సబ్‌డివిజన్ ఏడియిలు కె.సుధీర్, కృష్ణమోహన్‌లు పాల్గొన్నారని, అసిస్టెంట్ ఇంజనీర్లు దినేష్, ఏ.హరికృష్ణ, జమీలాబేగమ్, గంగా సుబ్బయ్య, ఎం.సురేష్, శ్రీనివాసులు, లిఖితేష్‌రెడ్డి, శ్రీహరి, వెంకటసుబ్బయ్య, జంగయ్య, టెక్నికల్ అండ్ కమర్షియల్ ఏయి ప్రసన్నకుమారి, ఇండియన్‌రెడ్‌క్రాస్‌సొసైటి ప్రతినిధులు మొహ్మద్‌సాధిక్‌హుస్సేన్, శ్రీనివాసులు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా రక్తదానం చేసినవారందరికీ సర్టిపికేట్లు అందజేశారు. ఇ.ఇ భానునాయక్‌ను ఘనంగా సన్మానించారు.

## యువతకు పట్టం బీజేపీకే సాధ్యం



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** నూతన బీజేపీ అధ్యక్షులుగా యువనాయ కుడుని నియమించడం పట్ల బుధవారం ఉదయగిరి బీజేపీ మండల పార్టీ ఆధ్వర్యంలో స్థానిక బిజెపి కార్యాలయంలో జాతీయ బీజేపీ నూతన అధ్యక్షుడిగా పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా బీజేపీ పార్టీ నాయ కులు మిఠాయిలు తినిపించుకొని శుభాకాంక్షలు తెలియజేశారు రాబోయే 2047 నాటికీ వికసితభారత్ దేశానికి స్వతంత్రం వచ్చి 100 సంవత్స రాలు పూర్తి చేసుకోబోతున్న తరుణంలో బీజేపీ ముందుగానే భారతదేశా నికి యువనాయకత్వానికి అందించాలని సంకల్పంతో నేటి నూతన అధ్య క్షుడు 45 సంవత్సరాల యువకుడిని సెంట్రల్ పార్టీ అధ్యక్షుడుగా నియ మించి చరిత్ర సృష్టించారు ఈ ఘనత దేశ ప్రధాని నరేంద్ర మోడీకి దేశ ఉప ప్రధాని అమిత్‌షాకి దక్కుతుందని కొనియాడారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీహరి మండల బీజేవైఎం అధ్యక్షుడు ఎం.అఖిల్ సీనియర్ నాయకులు మన్నేటి శ్రీనివాసులురెడ్డి నారాయణరెడ్డి వల్లభ సూర్య నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మత్స్య వ్యవసాయదారులకు ఉపాధి అవకాశాలు : ఓఎస్‌డి డాక్టర్ టి.సుగుణ



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వాలు కల్పించే శిక్షం ద్వారా మత్స్య వ్యవసాయదారులు ఉపాధి అవకాశాలు మెరుగుపరుచుకోవాలని ఓఎస్‌డి సుగుణ తెలియజేశారు. బుధవారం మత్స్య కళాశాలలో ప్రాంగణంలో మత్స్య వ్యవసాయ దారులకు ఒకరోజు శిక్షణ కల్పించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మత్స్య విశ్వవిద్యాలయం ఫిషరీస్ స్టార్ట్ ఆఫ్ ఆక్వా ఫ్రెన్యూర్ షిప్ స్టేక్ హోల్డర్స్ మీట్ కార్యక్రమం ద్వారా శిక్షణ పొందినారు. ఈ కార్యక్రమంలో ఫిష్ హబ్ ఉషశ్రీ, కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ధన్ పాల్, యూనివర్సిటీ ఆఫీసర్ రంగాచారి, ప్రొఫెసర్లు ఆనంద్ ప్రసాద్, నీరజ ,మాధవన్, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కమిషన్ చైర్మన్‌కు శుభాకాంక్షలు



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర మాల ఎస్సీ కమిషన్ చైర్మన్ డాక్టర్ శ్రీపతి బాబు విజయవాడలో పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా నెల్లూరు జిల్లాకు చెందిన డాక్టర్ శివరామ కృష్ణారావు, బల్లి చంద్రశేఖర్, డాక్టర్ రాజేష్, డాక్టర్ శ్రీహరి, గిరి మర్యాదపూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్సీ కమిషన్ నుంచి వచ్చే నిధులు అందేలా కృషి చేయాలని కోరారు.

## ఏపీ రాష్ట్ర ఎస్సీ కమిషన్‌ని కలిసిన సురేంద్ర



**కావలి, మేజర్‌న్యూస్ :** మహాజన సైన్యం పేద ప్రజలకు ఎల్లవేళల సహాయ సహకారాలు అందిస్తూ, బాధితులకు నేను అండగా ఉంటానని సమస్యల్లో ఉన్న పేద ప్రజలకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తూ, ఒక వ్యవస్థను స్థాపించిన మహా జన సైన్యం వ్యవస్థాపకులు సురేంద్ర బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్ లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం కొద్ది నిమిషాలు ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్ తో మాట్లాడారు.

# ఎంఎంసీఎల్ క్రికెట్ పోటీలలో విజేత నందిగుంట టీం

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని వింజమూరులోని ఎంఎంసీఎల్ క్రికెట్ టోర్నమెంట్ నందు నందిగుంట టీం విజేతగా నిలిచింది. ఈ టోర్నమెంట్స్ ఈనెల 10వ తేదీన ప్రారంభమై బుధవారం ఫైనల్స్‌తో ముగిశాయి. బహుమతి ప్రధాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు పల్లాల కొండారెడ్డి మండల వైసీపీ కన్వీనర్ రేవనూరు శ్రీనివాసరెడ్డి షేక్ తాటి చెట్ల కాలేశా రాజేష్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రీడలు ప్రాచీన కాలం నుండి ఆనవాయితీగా వస్తున్నాయని తెలిపారు క్రీడల వల్ల శారీరక దృఢత్వం మానసిక వికాసం ఒత్తిడిని తగ్గిస్తుందని తెలిపారు కావున క్రీడలు ప్రతి వ్యక్తికి అవసరమని క్రీడల వల్ల ఎంతో ఆరోగ్యాన్ని పొందవచ్చు అన్నారు. విద్యార్థులు ఇప్పటినుండి క్రీడలపై మక్కువ పెంచుకొని వివిధ రకాల పోటీలలో పాల్గొని క్రీడా ప్రతిభను పెంపొందించుకోవాలన్నారు. ప్రస్తుతం క్రీడల కోసం పాఠశాల నిర్వహిస్తూ క్రీడల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. క్రీడల్లో ప్రతిభ చూపిన వారికి ప్రత్యేకంగా క్రీడల కోటా కింద ప్రభుత్వ ఉద్యోగాలు కూడా ప్రభుత్వం ఇస్తుందన్నారు కావున క్రీడలు మానసిక వికాసానికి ఎంతో



తోడ్పడతాయని తెలిపారు అనంతరం విన్నర్స్ గా నిలిచిన నంది గుంట టీంకు ట్రోఫీ మెడల్స్ ను అందజేశారు అలాగే రన్నర్స్ టీంకు కూడా టోపీ మెడల్స్‌ను అందజేసి క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని నింపారు. ఈ క్రీడల్లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నాని బెస్ట్ బౌలర్‌గా హరికృష్ణ ఎంపికయ్యారు. వారికి కూడా బహుమతులు అందజేశారు. ఈ క్రీడల్లో మొదటి బహుమతిని కేజీఎన్ ఎంటర్‌ప్రైజస్ అబ్దుల్ సలాం 60వేల రూపాయలను ద్వితీయ బహుమతిగా 30వేల రూపాయలను మండల వైసీపీ కన్వీనర్ రేవనూరు శ్రీనివాసరెడ్డి అందజేశారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మహబూబ్ మస్తాన్ పల్లాల కొండారెడ్డి షేక్ తాడిచెట్ల కాలేశా డాక్టర్ మాశిలామణి రేవునూరి శ్రీనివాస్ రెడ్డిల సహకారంతో దిగ్విజయంగా నిర్వహించడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సల్మాన్ షబ్బీర్, మహమ్మద్, ముషారఫ్, నాయక్, బాజీ, నాగూర్ రహమతుల్లా, బాదుల్లా, అబ్దుల్, లతీఫ్‌లు ఎలాంటి అసౌకర్యం లేకుండా కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించారు. చివరగా క్రీడాకారులకు ఎంఎంసిఎల్ తరపున విందు భోజనాన్ని ఏర్పాటు చేశారు.

# కావలి స్టేడియంకు మాజీ ఎమ్మెల్యే పేరు పెట్టాలి



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి మున్సిపల్ మినీ స్టేడియంకు మాజీ ఎమ్మెల్యే గొట్టిపాటి కొండప నాయుడు పేరును పెట్టాలని రాష్ట్ర బీజేపీ నాయకులు కంచర్ల మురళీకృష్ణ నాయుడురాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ బోర్డ్ చైర్మన్ రవి నాయుడును మర్యాదపూర్వకంగా కలిసి కోరారు. మంగళవారం విజయవాడలోని రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ కార్యాలయంలో చైర్మన్ రవినాయుడును కంచర్ల మురళీకృష్ణ నాయుడు తన బృందంతో మర్యాద పూర్వకంగా కలిసి అనంతరంకంచర్ల మాట్లాడుతూ.. కావలి నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని సేవలు చేసిన సీనియర్ రాజకీయ నాయకుడు దివంగత నేత గొట్టిపాటి పేరును కావలి స్టేడియంకు నామకరణం చేయడం సముచితంగా ఉంటుందన్నారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ హవా కొనసాగుతున్న ఆ రోజుల్లోనే 1972లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి శాసనసభకు ఎన్నికైన ఘనత గొట్టిపాటి కొండప నాయుడుది అని అన్నారు. ఇప్పటికీ నియోజకవర్గంలో ఆయన ఎంతోమందికి ఉద్యోగ అవకాశాలు, పారిశ్రామికంగా అభివృద్ధి చెందినందుకు ఎంతో దోహద పడిన వ్యక్తి మంచి వ్యక్తిత్వం నీతి, నిజాయితీ, తనను నమ్ముకున్న వ్యక్తికి చివరి వరకు అండగా నిలబడి, భరోసా కల్పించేటటువంటి వ్యక్తి ఆయన అభివృద్ధి ఎన్నో రూపాల్లో కనిపిస్తూ ఉంటుందని అలాంటి వ్యక్తి పేరును స్టేడియంకు పెట్టడం రాబోయే తరాలు ఆయన్ను గుర్తుంచుకునేలా ఉంటుందని తెలిపారు. అంతేకాకుండా రాష్ట్ర రాజకీయాల్లో చెరగని ముద్ర వేసుకున్న వ్యక్తి కొండపనాయుడు అని ఆయన చేసిన సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలపై విద్యార్థులకు అవగాహన

**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** రోడ్డు భద్రత నియామాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ఆత్మకూరు మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఎంవిఐ ఎం.రాములు పేర్కొన్నారు. గురువారం 37వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా మండల కేంద్రమైన ఏఎస్ పేటలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు, రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచిన చరణ్ తేజ్, షహనాజ్ బాను, గౌరీనాథ్‌లకు బహుమతులు అందజేసి అభినందించారు. అనంతరం ఎంవిఐ రాములు మాట్లాడుతూ.. నేటి విద్యార్థులే రేపటి పౌరులని విద్యార్థులందరూ రోడ్డు భద్రత నియామలపై అవగాహన కలిగి ఉండాలని విద్యార్థులు రోడ్డు భద్రతకు సంబంధించి తమ తల్లి దండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. అలాగే ద్విచక్ర వాహనాలలో వెళ్ళేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, కారులో ప్రయాణించేటప్పుడు బెల్టు తప్పనిసరిగా వేసుకోవాలని, అలాగే ఆటోలలో వెళ్లేటప్పుడు ఎక్కువ మంది



వెళ్లరాదని ట్రాక్టర్లలో వెనుకవైపు డోర్ తీసి ఉన్నపుడు అందులో ప్రయాణించరాదని ఆయన తెలిపారు. ఎవరైనా వాహనదారులు నియమ నిబంధనలు పాటించనప్పుడు విద్యార్థులు వాళ్లకు తెలియపరచాలన్నారు. 18 సంవత్సరాలు దాటని పిల్లలు వాహనాలు నడపరాదని 18 సంవత్సరాలు నిండినాక లైసెన్స్ పొంది వాహనాలు నడపాలన్నారు. ఎంవిఐ స్క్వాడ్ సిహెచ్ రాంబాబు మాట్లాడుతూ ప్రస్తుతం వ్యాధులు సహజ మరణాలకన్నా ఎక్కువమంది ప్రమాదాలలో చనిపోతున్నారని ఈ ప్రమాదాలను దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం భద్రత మాసోత్సవాల కార్యక్రమాలను నిర్వహిస్తుందని ఈ కార్యక్రమాల ద్వారా ప్రజల అవగాహన కల్పించుకొని వాహనాలు నడపాలన్నారు. ప్రధానోపాధ్యాయురాలు వి.రుక్మిణి మాట్లాడుతూ.. రవాణా శాఖ అధికారులు చెప్పినట్టు విద్యార్థులు అవగాహన చేసుకుని తమ తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ వాహనాలలో వెళ్లేటప్పుడు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బంది ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మెడికల్ కౌన్సిల్ ఎన్నికలకు నామినేషన్లు



**కావలి, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో జరగనున్న ఏపీఎంసీ ఎన్నికల సందర్భంగా బుధవారం డాక్టర్ కర్నాటి రోహిత్ ఏపీఎస్పీ ఆర్ నెల్లూరు జిల్లాలో డిప్యూటీ సీల్ సర్జన్‌గా పనిచేయుచున్నారు. ఈ ఎన్నికలకు సంబంధించి రాష్ట్రంలోనే తొలి నామినేషన్ కావడం విశేషం. నామినేషన్ పత్రాన్ని రిటర్నింగ్ అధికారి, డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ ఐఏఎస్ చక్రధర్ బాబు అందజేయగా స్వీకరించి అధికారికంగా అంగీకరించారు. ఈ ఎన్నికలు అత్యంత ప్రాధాన్యతన సంతరించుకున్నవి. ఎందుకంటే 2006 తర్వాత రాష్ట్రంలో మొదటిసారి మెడికల్ కౌన్సిల్ ఎన్నికలు అధికారులు నిర్వహిస్తున్నారు. డాక్టర్ మాట్లాడుతూ.. ఎంతో కాలంగా పెండింగ్లో ఉన్న ప్రజాస్వామ్య ప్రక్రియకు పునరుద్దానగా నిలుస్తుందఅని డాక్టర్ రోహిత్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కౌన్సిల్లో ఉండే గౌరవ సభ్యులు అందరూ తమ అమూల్యమైన మద్దతును, ఓటును వేయవలసిందిగా కోరారు. వైద్యుల కోసం, వైద్యుల చేయూత వైద్యుల నుంచే స్పష్టం, దృఢమైనదిగా పారదర్శక, బాధ్యత, నిజమైన వైద్య వృత్తి గౌరవాన్ని మరింత పెంపొందించేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

# పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

**టీడీపీ యువ నాయకులు పేరం సుధాకర్ రెడ్డి**



**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం చేపట్టిన ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను పాడి రైతులు, గొర్రెల కాపరులు సద్వినియోగం చేసుకోవాలని టిడిపి మండల క్లస్టర్ కోకన్వీనర్ పేరం సుధాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని గణేశ్వర పురం గ్రామంలో ఉచిత ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పశు వైద్య శాఖ సిబ్బంది పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పేరం సుధాకర్ రెడ్డి పశు వైద్య సిబ్బంది కలిసి రైతులకు అందజేశారు. పశువైద్య సిబ్బంది మాట్లాడుతూ.. ప్రస్తుతం సంక్రమిస్తున్న సీజనల్ వ్యాధుల పట్ల పశు పెంపకం దారులు అప్రమత్తంగా ఉండాలని, పశువులకు ఎప్పటికప్పుడు వ్యాక్సినేషన్ వేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ రమేష్, వి. వెంగబాబు, అనురాధ, వినోద్, ముసిమిల్లా, రవికుమార్, రైతులు పాల్గొన్నారు.

## చిట్టెం కుటుంబాన్ని పరామర్శించిన

# మాజీ ఎమ్మెల్యే మేకపాటి



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలం డీసీపల్లి గ్రామంలో వైసీపీ జిల్లా యాక్టివిస్ట్ కార్యదర్శి చిట్టెం శ్రీనివాసులు తండ్రి చిట్టెం సుబ్బయ్య పెద్ద కర్మ కార్యక్రమానికి బుధవారం ఆత్మకూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా సుబ్బయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయనతోపాటుగా ఆత్మకూరు పట్టణ ప్రముఖ వైద్యులు ఆదిశేషయ్య, మర్రిపాడు మండల వైసీపీ కన్వీనర్ చెన్ను వెంకటేశ్వర రెడ్డి, ఒంటెద్దు కృష్ణారెడ్డిలు ఉన్నారు. అంతేకాకుండా మండలంలోని పలు పార్టీల ప్రముఖులు హాజరయ్యారు.

# పట్టణ ప్రాంతాలలో ఉపాధి హామీ చట్టాన్ని ప్రారంభించాలి



- తియ్యటి నినాదాలతో చిన్నచిన్న పథకాలు ఇచ్చి ప్రజలను మభ్యపెడుతున్నారు
- కావలిసింది తాయిలాలు తీయటి నినాదాలు కాదు
- ప్రజలందరికీ పని కల్పించాలి ఉపాధిని పెంచాలి
- పట్టణ ప్రాంతాలలో ప్రభుత్వం గ్యారెంటీ తీసుకొని ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలి
- నెల్లూరు సిటీ 5వ డివిజన్ వైకుంఠపురంలో ఇంటింటి కరపత్రాల పంపిణీలో సీపీఎం డిమాండ్



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) నెల్లూరు నగర కమిటీ ఆధ్వర్యంలో నెల్లూరు సిటీ నియోజకవర్గంలో ఐదో డివిజన్ పరిధిలోని వైకుంఠపురంలో ఇంటింటికి తిరిగి సిపిఎం నాయకులు, కార్యకర్తలు కరపత్రాలకు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలను కలిసి కరపత్రాలు పంపిణీ చేస్తున్న సందర్భంలో ప్రతి ఒక్కరూ పని కల్పించే ఉపాధి హామీ చట్టాన్ని ప్రభుత్వం త్వరితగతిన పట్టణ ప్రాంతాల్లో కూడా చేపట్టాలని ప్రజల వైపు నుంచి అపూర్వస్పందన సిపిఎం నాయకులకు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం నెల్లూరు నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు నగర కమిటీ సభ్యులు ఎం.చిరంజీవి మాట్లాడుతూ.. దేశాభివృద్ధి జరగాలంటే ప్రజల కొనుగోలు శక్తి పెరగాలి. ప్రజలకు కొనుగోలు శక్తి పెరగాలంటే ప్రతి ఒక్కరికి ఉపాధి ఉండాలి. అటువంటి ఉపాధి కల్పించడానికి యూపీఏ ప్రభుత్వ హయాంలో వామపక్ష పార్టీల ఒత్తిడి మేరకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని భారతదేశంలో అమలు చేయించడం జరిగిందని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పనులు కల్పించడం ద్వారా వలసలు తగ్గాయని అన్నారు. అటువంటి ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నీరుగారుస్తూ సవరణలు చేయడం జరిగిందని అన్నారు. దీనికి కూటమి ప్రభుత్వం వత్తాసు పలికిందని అన్నారు. ఏ ఇంటి తలుపు తట్టిన నిరుద్యోగం తాండవిస్తుందని అన్నారు. యువకులు మహిళలు పురుషులు పనులు లేక పడిగాపులు కాస్తున్నారని అన్నారు. ప్రభుత్వమే బాధ్యత తీసుకొని ప్రతి ఒక్కరికి పని కల్పించే ఉపాధి హామీ చట్టాన్ని పట్టణ ప్రాంతాలలో అమలు చేయాలని దీనివల్ల ప్రజల కొనుగోలు శక్తి పెరిగి వారి జీవన పరిస్థితులలో అనూహ్య మార్పు వస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి హామీ చట్టం ఉండటం వల్ల వలసలు తగ్గి కార్పొరేట్లకు బానిసలు కరువయ్యారని, నేడు తిరిగి కార్పొరేట్లకు బానిసలను పెంచే పన్నాగంలో భాగంగా బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తూట్లు పొడిచే చర్యలకు పూనుకున్నదని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ చట్టాన్ని మరింత పటిష్ట పరచాలని పట్టణ ప్రాంతాల్లో కూడా ఉపాధి హామీ చట్టం అమలుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కమిటీ సభ్యులు బీపీ నరసింహ, కత్తి పద్మ, నాయకులు బి.రాంబాబు, మట్టిపాటి శ్రీనివాసులు, లోకేష్, శివ, ప్రసాద్, మాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# కూటమిపథకాలతో సంతోషంగా ఉన్న ప్రజలు : తుమ్మల

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సాధిస్తున్న అభివృద్ధి, అమలుచేస్తున్న సంక్షేమకార్యక్రమాలతో అన్ని వర్గాల ప్రజలు అత్యంత సంతోషకరంగా ఉన్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అభివృద్ధి, సంక్షేమం సాధించడంతోపాటు పేదరిక నిర్మూలనకు పి4 పథకం అమలుచేస్తున్నారని, తద్వారా దాతలు స్వచ్ఛందంగా వచ్చి పేదకుటుంబాలను దత్తత తీసుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. దాతలను మార్గదర్శకులుగా ఎంపికచేసి వారు దత్తత తీసుకునే కుటుంబాలను బంగారుకుటుంబాలుగా నామకరణం గావించి పేదరకినిర్మూలన లక్ష్యసాధనకు ప్రత్యేక దృష్టి సారించి కృషిచేస్తున్నారన్నారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్‌ప్రయాణ సౌకర్యం కూడా కల్పించారని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, కూటమి నేతలు ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్‌సిక్స్ హామీలను సూపర్‌హిట్‌గా అమలుచేశారన్నారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులకు పెన్షన్ పెంచి ఇళ్ళవద్దనే అందించేలా అమలుచేస్తున్నారని, మహిళలకు ఉచిత గ్యాస్‌సిలిండర్లను అందించారని, మెగా డిఎస్‌సి అమలుచేశారని, చదువుకునే బిడ్డల తల్లులఖాతాల్లో తల్లికివందనం నగదు జమ చేశారని, రైతులకు అన్నదాతసుఖీభవ నిధులు విడుదలచేశారని, అన్నాక్యాంటిన్‌లు ప్రారంభించారని, తాజాగా మహిళలకు ఉచితంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీబస్సుల్లో ప్రయాణించే సదుపాయం కల్పించారని ఆయన పేర్కొన్నారు. ఇచ్చిన మాటలను నిలుపుకునే నైజం సీఎం చంద్రబాబుదని, గత పాలకుల తప్పిదాలవలన రాష్ట్రం ఆర్థికసంక్షోభంలో ఉన్నా ఆపరిస్థితిని గాడిలోపెడుతూ అటు అభివృద్ధి సాధిస్తూనే ఇచ్చిన సంక్షేమపథకాలను అమలుచేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రధానంగా మహిళలకు గ్యాస్‌సిలిండర్లు, తల్లికివందనం, ఉచితబస్ ప్రయాణం కల్పించారని, వారంతా ఎంతో ఆనందంగా ఉన్నారని, అత్యంత సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని, వారిలో సంతోషం వెల్లివిరుస్తుందని చంద్రారెడ్డి వివరించారు. రాష్ట్రానికి అధికంగా పరిశ్రమలు రప్పించి లక్షలాదిమంది నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే ప్రయత్నాన్ని ముమ్మరంగా సాగిస్తున్నారన్నారు. అటు అభివృద్ధిపరంగా అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్టు, రోడ్లు తదితర అభివృద్ధి సాధిస్తూనే ఇచ్చిన హామీలను అమలుచేస్తున్న ఘనత తమ కూటమిప్రభుత్వానిదేనని ఆయన వెల్లడించారు. పల్లెవెలుగు, అల్ట్రాపల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో గుర్తింపుకార్డులు చూపి మహిళలు ఉచితంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రయాణం చేసే అవకాశం తమ ప్రభుత్వం కల్పించిదన్నారు. తమ ప్రభుత్వం ఇచ్చినమాటకు కట్టుబడేదని, సూపర్ సిక్స్ పథకాలను సూపర్‌గా అమలుచేస్తుం దని, ఈపథకాలతో అన్నివర్గాలకు కూడా ఆర్థికవెసులుబాటు లభిస్తుందని చంద్రారెడ్డి పేర్కొన్నారు. మంత్రి ఆనం నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమం సమాంతరంగా సాధిస్తున్నారని, ఇప్పటికే అనేక అభివృద్ధి కార్యక్రమాలకు, పాఠశాల భవనాలకు, దేవాలయాల అభివృద్ధికి వందలాది కోట్ల రూపాయల నిధులు సాధించారని చంద్రారెడ్డి పేర్కొన్నారు.



## సీఎం, డిప్యూటీ సీఎం చిత్రపటాలను

# దగ్ధం చేసిన వారిని అరెస్టు చేయాలి

**తిరుపతి, మేజర్‌న్యూస్:** సంక్రాంతి భోగిపండుగ రోజు లక్ష్మీపురంసర్కిల్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల చిత్రపటాలను కాల్చిన వైసిపి అల్లరి మూకలను వెంటనే అరెస్టు చేయాలని తెలుగుదేశం పార్టీ తిరుపతి నగరం మహిళాఅధ్యక్షురాలు బ్యాంకు శాంతమ్మ డిమాండ్ చేశారు. ఈ మేరకు సీఎం, డిప్యూటీ సీఎం చిత్రపటాలను దగ్ధం చేసిన వైసిపి ముక్కలను అరెస్టు చేయాలని కోరుతూ బుధవారం ఈస్ట్ సీఐ శ్రీనివాసులకు బ్యాంకు శాంతమ్మ, టిడిపి మహిళా నేతలు ఫిర్యాదు చేశారు. అనంతరం మీడియాతో బ్యాంకు శాంతమ్మ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి చిత్రపటాలను కాల్చడం చట్ట వ్యతిరేకమని తిరుపతిలో హింసను ప్రేరేపిస్తూ ముఖ్యమంత్రిని కించపరుస్తూ నినాదాలు చేస్తూ తిరుపతి నగరంలో రౌడీయిజ్యాన్ని ప్రదర్శిస్తున్న సంఘ విద్రోహులుగా పనిచేస్తున్న వైసిపి అల్లరిముకలను తరిమికొట్టాలని డిమాండ్ చేశారు. వైసిపి అసాంఘిక శక్తులైన పసుపులేటి సురేష్ రాయల్ డీజిల్ వెంకటేష్ పద్మజ గీతా యాదవ్ విజయలక్ష్మి మల్లం రవిచంద్ర రెడ్డి వాసు యాదవ్ అనిల్ రెడ్డి ఆంజనేయులు చిరంజీవి రమణారెడ్డి నల్లని బాబు కోటి తెలుగుదేశం పార్టీ ఉమ్మడి మేనిఫెస్టో కాల్చడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి తిరుపతి పార్లమెంట్ కార్యదర్శి రేవతి, నగర మహిళా కార్యదర్శి అనిత, భారతి, యశోద, వైష్ణవి,లత, కెఎస్.లత, నీలిమ, హేమ, హైమావతి, తులసి, లక్ష్మీ,సుజాత, సూర్య కుమారి, రజిని పాల్గొన్నారు.

## దావోస్ పర్యటనలో
# పారిశ్రామిక వేత్తలతో ఎమ్మెల్యే బొజ్జల

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** వరల్డ్ ఎకనామిక్ ఫోరం దావోస్ 2026 సదస్సులో భాగంగా మన దార్శనిక శిఖరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో జరుగుతున్న కీలక చర్చలలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జలసుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ముఖ్యంగా 'ఇండియా లాంజ్' ప్రారంభోత్సవంలో పాల్గొని, ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడుల స్వర్గధామంగా తీర్చిదిద్దే లక్ష్యంతో సాగుతున్న ఈ గ్లోబల్ ప్రస్థానంలో భాగస్వామ్యం కావడం గర్వకారణంగా ఉందని భావిస్తున్నానన్నారు. రాష్ట్రానికి భారీపెట్టుబడులను ఆకర్షించే క్రమం లో ఎమ్మెల్యే బొజ్జలసుధీర్ రెడ్డి పలువురు ప్రపంచ స్థాయి పారిశ్రామిక వేత్తలను మరియు గ్లోబల్ లీడర్లను కలిశారు. అమెరికాకు చెందిన ప్రముఖ బిజినెస్ టైకూన్ రాజ్ మంతెన రాజు , గ్రీన్ కోప్రతినిధి అనిల్ చలమలశెట్టి, అమర రాజా, రిచ్‌మండ్ సిల్వ్‌సుధీర్ వంటి దిగ్గజాలతో సమావేశమై మన రాష్ట్ర పారిశ్రామిక అవకాశాల గురించి చర్చించారు. ఈ పర్యటనలో భాగంగా ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, కేంద్ర మంత్రి రామ్ మోహన్ నాయుడు, ఎంపీ సీఎం రమేష్‌తో కలిసి బొజ్జలసుధీర్ రెడ్డి పలు రాష్ట్రా లు ముఖ్యమంత్రులతో భేటీ అయ్యారు. మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్, అస్సాం సీఎం హిమంత బిస్వా శర్మ, మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ జరిగిన ఈచర్చలు విజయవంతంగా కొనసాగు తున్నాయి. ముఖ్యమంత్రి దూరదృష్టితో కూడిన నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ మళ్ళీ గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ హబ్‌గా అవతరించబో తోందని, ఈ అంతర్జాతీయ వేదిక ద్వారా లభించే పెట్టుబడులతో శ్రీకాళహస్తి నియోజకవర్గ యువతకు పెద్దఎత్తున ఉపాధి అవకాశా లు కల్పించడమే లక్ష్యమని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి తెలిపారు.

# గంగమ్మ జాతరకు చెవిరెడ్డి సారె సమర్పణ

- నేతల ఇంటి ఆత్మీయ విందుకు హాజరైన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి
- యువతలో ఉత్సాహం నింపిన చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** మండలంలోని దోర్నకంబాల, గంగుడుపల్లి గ్రామాల్లో జరిగిన గంగమ్మ జాతరకు బుధవారం సారెసమర్పణ చేశారు. ముందు గా దోర్నకంబాల గ్రామంలో సారె సమర్పణ చేసిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆ తరువాత గంగుడుపల్లి గ్రామంలోని గంగమ్మకు సారెను సమర్పించా రు. గంగమ్మ జాతరలో భాగంగా ఆయా గ్రామాల్లోని నేతల ఇంటికి వెళ్లిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి వారు ఇచ్చిన ఆత్మీయ విందు స్వీకరించారు. గ్రామంలోని యువత సెల్ఫీలు తీసుకుంటూ హడావుడి చేశారు. చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి యువకులతో సరదాగా మాట్లాడుతూ గంగమ్మ జాతర శుభాకాంక్షలు తెలుపుతూ వారిలో ఉత్సాహం నింపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నేతలు, మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు కంచి ఆర్థికసాయం





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో ఇటీవల మృతిచెందిన ఆరుమంది కుటుంబాల వారికి బుధవారం నిత్యాన్నదాత, శ్రీసాంబశివచారిటబుల్‌ట్రస్ట్ చైర్మెన్ కంచి పరమేశ్వరరెడ్డి 10వేల రూపాయలవంతున 60వేల రూపాయలను అందజేశారు. ఆయన ఆయాకుటుంబాలవద్దకు వెళ్ళి పరామర్శించి తమవంతుగా 10వేల రూపాయలవంతున ఆర్థికసాయమందించారు. రెండేళ్ళక్రితం ఆత్మకూరులోని జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో ఔట్‌పేషెంట్లు, వారి సహాయకులు, ఇన్‌పేషెంట్ల సహాయకులు దాదాపు ఆరేడువందల మందికి ప్రతినిత్యం ఉచితంగా అత్యంత రుచికరమైన భోజనాన్ని సమకూరుస్తున్న పరమేశ్వరరెడ్డి ఈ కార్యక్రమాన్ని ఆజన్మాంతం నిర్విరామంగా కొనసాగిస్తామని ప్రకటించి అందుకుగాను హాస్పిటల్ ప్రాంగణంలో దాదాపు 65లక్షల రూపాయలతో భవనం కూడా స్వంతనిధులతో నిర్మించారు. దాంతోపాటు ఆయన సామాజికసేవా కార్యక్రమాలు తమ స్వంత గడ్డపై అందించాలని ఆత్మకూరు మున్సిపల్‌పరిధిలో ఎవరు మృతిచెందినా ఆ కుటుంబానికి 10వేలరూపాయలవంతున స్వంత నిధులు అందించేలా ఏడాదిన్నరక్రితం ప్రారంభించి కొనసాగిస్తున్నారు. ఆయన స్వంత నిధులతోనే ఒక కైలాసరథయాత్రావాహనాన్ని, నాలుగు శవశీతలపేటికలను కూడా సమకూర్చారు. నిత్యం జనాలు ఇబ్బందిపడుతున్న దృష్ట్యా ఆత్మకూరు పట్టణంలోని మున్సిపల్ బస్టాండువద్ద, నెల్లూరు-ముంబాయి జాతీయరహదారిపై నెల్లూరుపాళెం కూడలి వద్ద తాగునీటిసరఫరా కేంద్రాలను ఏర్పాటు చేశారు. దాంతోపాటు ఆత్మకూరు పరిధిలో గిరిజనులు వివాహం చేసుకునే సమయంలో దంపతులకు నూతన దుస్తులు, వధువుకు 10వేల రూపాయలనగదు అందించేలా గిరిజనవివాహకానుక అనే కార్యక్రమాన్ని కూడా ఇటీవల ప్రారంభించారు. బుధవారం ఇటీవల మృతిచెందిన 2వవార్డుపరిధిలోని ఇండ్ల పోలమ్మకుటుంబాన్ని, 13వవార్డు పరిధిలో షేక్‌సన్నాతిరుపాలమ్మ కుటుంబాన్ని, 17వవార్డు పరిధిలోని కత్తి ఈశ్వరమ్మ కుటుంబాన్ని, 19వవార్డుపరిధిలోని పోలిపోగు పెంచలయ్యకుటుంబాన్ని, 23వ వార్డుపరిధిలోని పల్లవోలు ఉజ్జీవం కుటుంబాన్ని, షేక్ జహీరాబీ కుటుంబాన్ని కంచి పరమేశ్వరరెడ్డి పరామర్శించి ఆ కుటుంబాలకు 10వేల రూపాయల వంతున ఆర్థికసాయాన్ని అందజేశారు. కంచిపరమేశ్వరరెడ్డి అందిస్తున్న సామాజికసేవలు అమోఘం, అత్యంత ప్రయోజనకరం, అభినందనీయమని సర్వత్రా కొనియాడుతున్నారు. ఆర్థికసాయమందుకున్న మృతుల కుటుంబాలవారు పరమేశ్వరరెడ్డి సేవానిరతిని కొనియాడి ఆయనకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధి మల్లవరపు జయేంద్రప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీపథకాన్ని యథావిధిగా కొనసాగించాలి

- అప్పలరాజుపై పిడియాక్ట్ రద్దు చేయాలి
- సీపీఎం నిరసనప్రదర్శన

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** మహాత్మాగాంధీ జాతీయగ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని పేరుమార్చకుండా, నిబంధనలు మార్చకుండా యథావిధిగా కొనసాగించాలని, ఈవిషయమై పోరాటానికి దిగిన రైతు అప్పలరాజుపై పిడియాక్ట్ కేసు రద్దు చేయాలని ఆత్మకూరు సిపిఎం, అనుబంధ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎన్‌ఆర్‌ఇజిఎస్ పథకాన్ని మార్చేలా నిర్ణయించడానికి వ్యతిరేకంగా బుధవారం పట్టణంలోని సిపిఎం ఎల్‌ఆర్‌పల్లి శాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం, వాల్‌పోస్టర్ల ప్రదర్శన, కరపత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్రమోడీ ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీపథకాన్ని పేరుమార్చి పనిదినాల్లో కోతపెట్టి, ఈపథకంలో 40శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం భరించేలా ఆదేశించడం రాష్ట్రాలను ఆర్థికంగా ఇబ్బందిపెట్టడం, పథకాన్ని నీరుగార్చే కుట్రగా ఉందని విమర్శించారు. మన రాష్ట్రంలో కూటమిప్రభుత్వానికి నాయకత్వం వహించే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈపథకాన్ని వ్యతిరేకించకుండా అప్పుల ఊబిలో ఉన్న రాష్ట్రాన్ని మరింత అప్పుల్లోకి దించి రాష్ట్ర ప్రజలపై భారం మోపడానికి సిద్ధపడ్డారని వారు విమర్శించారు. ఈపథకం పట్ల నూతన విధానాలను ఆయన వ్యతిరేకించకపోవడం సిగ్గుచేటుగా ఉందన్నారు.



ఉపాధిహామీ పథకాన్ని పూర్తిగా కేంద్రస్థాయిలో ఆర్థికతోడ్పాటు అందించాలని ముఖ్యమంత్రి కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేయాలని వారు కోరారు. రైతుల భూసమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తున్న రైతునాయకుడు అప్పలరాజుపై పిడియాక్టు కేసు పెట్టడం దుర్మార్గమని వారు పేర్కొన్నారు. ప్రజల గొంతుకను నొక్కేయాలని ప్రభుత్వం భావిస్తుందని వారు పేర్కొన్నారు. ఇలాంటి చర్యలను ప్రజలు తీవ్రంగా వ్యవరేకించాలని వారు కోరారు. వెంటనే అప్పలరాజును విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిపిఎం నాయకుడు, మాజీ మున్సిపల్ వైస్‌చైర్మెన్ షేక్ సంధాని, జిల్లా సిఐటియు నాయకుడు జి.వి.శివప్రసాద్, సిపిఎం నాయకులు వాగాల శ్రీహరి, ఆళ్ళ హజరత్తయ్య, షేక్ కాలేషా, పి.కృష్ణమోహన్, పోలయ్య, వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైద్య వృత్తికి కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చిన డాక్టర్ రామ్

**కావలి, మేజర్‌న్యూస్ :** సమాజంలో వైద్య వృత్తికి వన్నెతెచ్చిన డాక్టర్ పుచ్చలపల్లి రామచంద్రారెడ్డి వైద్యులకు ఆదర్శప్రాయులని కావలి స్థానిక వెంగళరావు నగర్ అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ మహేష్ అన్నారు. పట్టణంలోని వెంగళరావు నగర్ అర్బన్ హెల్త్ సెంటర్‌లో బుధవారం డాక్టర్ రామ్ సెంటర్ ఆధ్వర్యంలో ప్రజా వైద్యులు డాక్టర్ రామచంద్రారెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం డాక్టర్ మహేష్ మాట్లాడుతూ.. పేదలకు వైద్య సాయం అందించి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించాలని జీవితాంతం వైద్య సేవలను అందించిన గొప్ప వైద్యులు అని తెలిపారు.



డివిజన్ లింగ నిర్ధారణ నిషేధ చట్టం సలహా కమిటీ సభ్యులు ఎం.మాలకొండ రెడ్డి మాట్లాడుతూ.. నెల్లూరు జిల్లాలో వేద ప్రజలకు వైద్య సేవలు గురించి నిరంతరం సేవలందిస్తూ, వైద్య వృత్తికే వన్నెతెచ్చిన డాక్టర్ రామ్‌ను నేటి వైద్య విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకొని ఆరోగ్యవంతమైన సమాజం కోసం నిరంతరం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ రామ్ సెంటర్ చైర్మన్ బి.మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.. డాక్టర్ రామ్ విడవలూరు మండలం అలగానిపాడులో జన్మించి జీవితాంతం పేద ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ప్రియాంక, ఎస్.మయూరి, ఎం.వంశీ, ప్రజలు పాల్గొన్నారు.

# శాంతినగర్‌లో ఆక్రమణలజోరు

- అటకెక్కిన విచారణ
- పట్టించుకోని అధికారులు
- కోట్లవిలువగల భూమికబ్జా

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో ఆక్రమణకు అడ్డుఆపూ లేకుండా ఉంది. రోడ్డు, తిప్ప, వాగు పోరంబోకు స్థలాలు యధేచ్ఛగా ఆక్రమించుకొని పెద్దపెద్ద నిర్మాణాలు చేయడం తెల్సిందే. కాగా మున్సిపల్ పరిధిలోని శాంతినగర్‌వద్ద నాలుగేళ్ళుగా యధేచ్ఛగా ఆక్రమణల పర్వం సాగుతుండగా అధికారులు పట్టించుకోవడం లేదు. కొందరు అధికారులే ఆక్రమణదారులకు అండగా ఉన్నారన్న ప్రచారం సాగుతుండేది. ఇటీవల అక్కడ షాపింగ్‌కాంప్లెక్స్‌లు కూడా వెలిశాయి. కాగా 2022లో ఈ ఆక్రమణల పర్వంగురించి మేజర్‌న్యూస్ ప్రచురించగా అప్పటి ఆర్డీవో చైత్రవర్షిణి స్పందించి 20మంది సిబ్బందిని నియమించి సర్వేచేయించి నివేదికలు తెప్పించారు. అక్కడ గతంలో 116 ప్లాట్లతో పథుత్వం లేఅవుట్ వేసి దాదాపు 70మందికి పట్టాలిచ్చారని చెబుతుండేవారు. లేఅవుట్‌కు ఆవల కూడా స్థలాలుండేవి. కాగా 12 మంది మున్సిపల్ సిబ్బంది శాంతనగర్ లేఅవుట్‌కు ఆవల స్థలాలు ఆక్ర మించుకొని చిన్నపాటి రేకుల ఇళ్ళు నిర్మించారు. వారిలో ఒక్కరు మాత్రమే అర్హులని, మిగతా వారు పట్టాలిచ్చేందుకు కూడా అర్హులు కాదంటూ ఆర్డీవో నిర్ధారించగా తహశీల్దారు వారికి నోటీసులు కూడా ఇచ్చారు. అయినా వారు ఖాతరుచేయకపోగా వాటిని తొలగించే చర్యలు చేపట్టలేదు. మరికొందరు నాటి అధికారనేతల సహకారంతో స్థలాలను ఆక్రమించుకున్నారు. కొందరైతే రెండేసి, మూడేసి స్థలాలు కూడా ఆక్రమించుకున్నారని, కొందరు విక్రయించారని పలువురు చెబుతుం టారు. ఈవిషయమై అధికారుల దృష్టికి వెళ్ళినా పట్టించుకోలేదని పలువురు చర్చించుకుంటుండగా అధికారులు విచారణ జరిపినా ఎలాంటి చర్యలు లేవు.. కోట్లాదిరూపాయల విలువగల ప్రభుత్వ స్థలాలను యధే చ్ఛగా ఆక్రమించుకుంటున్నా, అదీగాక మున్సిపల్, రెవిన్యూ, హౌసింగ్ సిబ్బంది ఆక్రమించుకున్నా, నిర్మాణాలు సాగించినా బినామీపేర్లు అని ప్రచారం జరుగుతున్నా అధికారులు మాత్రం ఏమాత్రం స్పందించకుండా మౌనం దాల్చారు. ఇంతగా విచ్చలవిడి ఆక్రమణలపట్ల అధికారయం త్రాంగం స్పందించకపోవడం పలు సందేహాలకు తావిచ్చే పరిస్థితి ఏర్పడింది. ఇంతటి దోపిడీ వ్యవహారం ఆత్మకూరులో సాగుతుందని, మరెక్కడా ఇలాంటి పరిస్థితి ఉండబోదని, నాటి ప్రభుత్వంలోని వారే విపరీతంగా ఆక్రమించుకోవడం, అత్యంత విడ్డూరంగా ఉందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. మరి ఖచ్చితంగా వ్యవహరించే ఆత్మకూరు ఆర్డీవో స్పందించి సమగ్రంగా విచారణ,సర్వే చేయిస్తే వాస్తవాలన్నీ వెల్లడి కాగలవని కూడా వ్యాఖ్యానిస్తున్నారు. మరి చర్యలకు పూను కుంటారేమో చూడాల్సి ఉంది.

# లారీ వెనక మినీ లారీ ఢీ..

- డ్రైవర్ దుర్మరణం
- అల్లి పురంలో విషాదం



**మనుబోలు, మేజర్‌న్యూస్ :** చెన్నై కలకత్తా 16వ నంబర్ జాతీయ రహదారిపై బద్దె వోలు రోడ్డు మనుబోలు మధ్యలో బుధవారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం జరిగింది. ముందు వెళ్తున్న లారీను వెనక నుండి మినీ లారీ వేగంగా ఢీకొనడంతో మిని లారీ డ్రైవర్ మరియప్ప వేలు మునిస్వామి(50) దుర్మరణం చెందాడు. పోలీసులు కదనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. నెల్లూరు రూరల్ మండలం అల్లిపురం చెందిన మరియప్ప వేలు మునిస్వామి లారీ డ్రైవర్‌గా నాయుడుపేట సులూరుపేటలో రేషన్ బియ్యం మినీ లారీలో లోడ్ చేసుకున్నాడు. పోలీసులు కళ్ళు కప్పి బుధవారం తెల్లవారుజామున నెల్లూరుకి తరలించే క్రమంలో మినీ లారీని వేగంగా నడిపే ప్రయత్నంలో ముందు లారీ సడన్ బ్రేక్ వేసింది. మినీ లారీ అదుపు చేయలేక లారీ వెనుక ఢీకొంది. దీంతో మినీ లారీ ముందు లారీకి చొరపడి డ్రైవర్ ఇరుక్కుని క్షణాల్లో చనిపోయాడు. ఆ సమయంలో ఎవరూ పట్టించుకోక లారీలోనే డ్రైవర్ ఇరుక్కున్నాడు. తెల్లవారుజామున పోలీసులకు హైవే మొబైల్ పోలీస్ అంబులెన్స్ సమాచారం ఇచ్చారు. పోలీసులు వచ్చి ఇరుక్కున్న లారీని డ్రైవర్ని బయటకు తీసి మరియప్ప మునిస్వామి మృతదేహాన్ని గూడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రేషన్ బియ్యం అక్రమంగా తరలించే ప్రయత్నంలో డ్రైవర్ ప్రాణాలు పోగొట్టుకున్నట్లు సమాచారం. డ్రైవర్ మునిస్వామి అకాల మృతితో ఆ కుటుంబంలో విషాదఛాయలు అలముకున్నాయి.

# కార్పొరేషన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

## ఇన్‌చార్జ్ మేయర్ రూప్ కుమార్ యాదవ్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఆలోచనలతో నెల్లూరు కార్పొరేషన్‌ను రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దబోతున్నామని నగరపాలక సంస్థ ఇన్‌చార్జ్ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ ప్రకటించారు. స్థానిక 39, 40వ డివిజన్‌లు మూలాపేట ప్రాంతంలో మొక్కల పెంపకం, ఎండ్ టు ఎండ్ సీసీ రోడ్ల నిర్మాణం పనులకు బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రూప్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. మూలాపేట ప్రాంతం తన రాజకీయ ప్రస్థానానికి జన్మనిచ్చిన ప్రాంతమని తెలిపారు. స్థానిక ప్రజల ప్రోత్సాహం, సహకారంతోనే తాను కార్పొరేషన్‌లో వివిధ హోదాల నుంచి ఎదిగి ప్రస్తుతం మేయర్‌గా బాధ్యతలు చేపట్టానని వెల్లడించారు. మంత్రి డాక్టర్ పి.నారాయణ ఆలోచనలతో, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో జూన్ నెల 12వ తేదీ నాటికి నగర వ్యాప్తంగా పచ్చదనం, సీసీ రోడ్ల నిర్మాణం, శానిటేషన్, విద్యుత్ వీధి దీపాలు తదితర మౌలిక వసతులను కల్పించి కూటమి ప్రభుత్వం రెండు సంవత్సరాల పాలనకు నిదర్శనంగా అభివృద్ధిని ప్రజలకు చూపబోతున్నామని స్పష్టం చేశారు. సుమారు 20 లక్షల రూపాయలతో మొక్కల పెంపకం, నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్ కేంద్ర నిధులు 60 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం పనులను నగరపాలక సంస్థ అధికారులను సమన్వయం చేసుకుంటూ నిర్దేశించిన నెలరోజుల సమయంలోపు అత్యంత నాణ్యతతో పూర్తయ్యేలా పర్యవేక్షించనున్నామని మేయర్ తెలిపారు. అనంతరం కమిషనర్ వైఓ నందన్ మాట్లాడుతూ.. సీసీ రోడ్ల నిర్మాణానికి, మొక్కల పెంపకానికి అడ్డుగా ఉన్న రోడ్డు ఆక్రమణలను తొలగించి నిర్దేశించిన సమయంలోపు పనులు పూర్తయ్యేలా కార్పొరేషన్ ఆధ్వర్యంలో పనులను పర్యవేక్షిస్తామని తెలిపారు. నెల్లూరు నగర అభివృద్ధికి ప్రజలందరూ సహకరించి స్వచ్ఛందంగా రోడ్డు ఆక్రమణలు తొలగించుకోవాలని కమిషనర్ సూచించారు. రోడ్లను ఆక్రమించి శాశ్వతంగా లేదా తాత్కాలికంగా ఏర్పాటు చేసుకున్న దుకాణాలు, వ్యాపారాలకు ప్రత్యామ్నాయంగా తోపుడు బండి వాహనాల ద్వారా నిర్వహించుకోవాలని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు అన్నంగి ప్రసాద్, నాగరాజు, నగరపాలక సంస్థ వివిధ విభాగాల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# విశాఖపట్నం నుంచి కృష్ణపట్నంకు కోస్ట్ గార్డ్ బైక్ ర్యాలీ



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** సముద్ర తీర ప్రాంత భద్రతపై ఇండియన్ కోస్ట్ గార్డ్ బైక్ ర్యాలీ నిర్వహించింది. విశాఖపట్నం కేంద్రంగా బయలుదేరిన బైక్ ర్యాలీ బుధవారం నాటికి కృష్ణపట్నం ఇండియన్ కోస్ట్ గార్డ్ కార్యాలయం వద్దకు చేరుకుంది. ఈ సందర్భంగా బైక్ ర్యాలీ జరిగింది. ఇండియన్ కోస్ట్ గార్డ్ 50వ రైజింగ్ డే (స్వర్ణిమ్ జయంతి) వేడుకల సందర్భంగా, తీర ప్రాంత ప్రజల్లో సముద్ర భద్రత, రక్షణపై అవగాహన కల్పించేందుకు బైక్ ర్యాలీని నిర్వహించింది. ఈనెల 19వ తేదీన విశాఖపట్నం నుండి బయలుదేరిన బైక్ ర్యాలీ సుమారు 850 కిలోమీటర్లు ప్రయాణించి జనవరి 23న చెన్నై మరీనా బీచ్ వద్ద ముగిస్తారు. కృష్ణపట్నంలోని ముత్తుకూరు వద్ద కోస్ట్ గార్డ్ అధికారులు ప్రత్యేక సముదాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మత్స్యకారులకు డిస్ట్రెస్ అలర్ట్ ట్రాన్స్‌పాండర్లు, లైఫ్ జాకెట్లు, లైఫ్ బాయిలు వంటి భద్రతా పరికరాల వినియోగంపై అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడే 24 గంటల హెల్ప్‌లైన్ నెంబర్ 1554 గురించి కూడా వివరించారు. బైక్ ర్యాలీ గురువారం నాడు కృష్ణపట్నం నుండి చెన్నై వైపు బయలుదేరనుంది. 11 మోటార్ సైకిళ్లు ఒక సహాయక వాహనం ఈ ర్యాలీలో పాల్గొంటున్నాయి. మార్గమధ్యంలో అనేక మత్స్యకార గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, సముద్ర భద్రత, రక్షణతోపాటు పర్యావరణ సంరక్షణపై ప్రజల్లో చైతన్యం కల్పించనున్నారు. భారతదేశ సముద్ర వారసత్వాన్ని ప్రజలకు పరిచయం చేయడంతో పాటు, దేశ సముద్ర సరిహద్దుల రక్షణలో ఇండియన్ కోస్ట్ గార్డ్ కీలక పాత్రను వివరించడమే ఈ ర్యాలీ ముఖ్య లక్ష్యమని అధికారులు తెలిపారు.

# పరిశ్రమలకు మౌలిక వసతులు కల్పించాలి : కలెక్టర్



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** జిల్లాలో ఏర్పాటవుతున్న పరిశ్రమలకు మౌలిక వసతులను త్వరితగతన కల్పించాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లో జిల్లాస్థాయి పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో పెద్దఎత్తున పరిశ్రమలు ఏర్పాటు అవుతున్నాయని చెప్పారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విశాఖపట్నంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సిఐఐ భాగస్వామ్య సదస్సులో 14 మంది పారిశ్రామికవేత్తలు జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ఒప్పందాలు కుదుర్చుకున్నారని, ఈ పరిశ్రమలన్నింటికి అవసరమైన మౌలిక వసతులను త్వరగా ఏర్పాటు చేయాలన్నారు. భూ సేకరణ ప్రక్రియను వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. నీటి వసతి, విద్యుత్ మొదలైన కనీస సౌకర్యాలను కల్పించాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లాలో పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహించాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. అలాగే ఉద్యమ్ పోర్టల్లో అన్ని యూనిట్లను నమోదు చేయాలని సూచించారు. నూతనంగా ఉద్యోగంలో చేరిన వారికి ఈపీఎఫ్ రిజిస్ట్రేషన్ కూడా తప్పనిసరిగా చేయించాలన్నారు. ఈపీఎఫ్ రిజిస్ట్రేషన్ వలన అనేక ప్రయోజనాలు ఉన్నాయని వివరించారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జిఎం గణపా చంద్రశేఖర్, ఏపీఐఐసీ జెడ్ఎం శివకుమార్, ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ అశోక్ కుమార్, ఖాదీ విలేజ్ బోర్డు డీడీ ప్రసన్నలక్ష్మి, ఆర్డీవోలు అనూష, పావని, వివిధ శాఖల అధికారులు పలు పరిశ్రమల నిర్వాహకులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యేని పరామర్శించిన వైసీపీ నేతలు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి నియోజకవర్గం వైసీపీ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డికి ఇటీవల అనారోగ్యం ఉన్నందున పరీక్షల నిమిత్తం చెన్నై వెళ్లగా గుండెకు సంబంధించిన చికిత్స జరిగింది. సుదీర్ఘంగా విశ్రాంతి అనంతరం చాలా దినాల తర్వాత కావలి పట్టణంలోని తన స్వగృహానికి రావడంతో విషయం తెలుసుకున్న వైసీపీ కార్యకర్తలు, అభిమానులు తనను చూసేందుకు రావడం జరిగింది. సంతోషంతో వాళ్ళని ఆప్యాయంగా పలకరించారు. అలాగే మాజీ మంత్రి వైసీపీ నాయకులు కాకాని గోవర్ధన్‌రెడ్డి కావలి వచ్చి రామిరెడ్డిని పరామర్శించి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకొని విశ్రాంతి తీసుకోవాలని తెలియజేశారు. అలాగే కావలి పట్టణంలో మాజీ ఎమ్మెల్యే నివాసం వద్ద ఒక పండుగ వాతావరణం జనసముద్రంలో మునిగిపోవడంతో కావలి పట్టణ ప్రజలు విషయం తెలుసుకొని ఒక్కసారిగా ఆనందం వ్యక్తం చేశారు.

## కష్టపడి పని చేసిన వారికి ప్రోత్సాహకాలు

▶ ఇన్‌చార్జ్ మేయర్ రూప్ కుమార్ యాదవ్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగర ఇన్‌చార్జ్ మేయర్ రూప్ కుమార్ యాదవ్, కమిషనర్ వైఓ నందన్‌లు కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో పబ్లిక్ హెల్త్ విభాగముతో బుధవారము సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా సిబ్బందిని ఉద్దేశించి మేయర్ రూప్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ నగరంలో దోమల వ్యాప్తి నిర్మూలనకు పారిశుద్ధ్య విభాగం సిబ్బంది బాధ్యతతో నిర్దేశించిన పనులను నిర్వహించాలని సూచించారు. దోమలు ఉత్పత్తి కాకుండా లార్వా దశలోనే గుర్తించి తగిన నివారణ చర్యలు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. అలాగే ఒక వారం లోపల నెల్లూరు నగరంలో మార్పు కనపడాలని నగరంలో 54 డివిజన్లలో జరిగే కార్యాచరణలు నివేదికలు కార్యాలయంకు అందజేయాలని ఆదేశించారు. దోమల నివారణకు డివిజన్ కు ఇద్దరు చొప్పున ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసి నివారణ చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా స్లమ్ ఏరియాస్, మధ్య తరగతి, ఎగువ మధ్యతరగతి కుటుంబాల వారు నివసించు ప్రదేశములలో నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దోమల నిర్మూలన ప్రక్రియలో కష్టపడి పని చేసిన సిబ్బందిని గుర్తించి ప్రోత్సాహకాలు ప్రధానం చేయునట్లు ఈ సందర్భంగా ప్రకటించారు. నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ మాట్లాడుతూ.. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో, నిబద్ధతతో పనిచేసి కార్పొరేషన్‌కు మంచి పేరు తీసుకురావాలని, అందుబాటులో ఉన్న వనరులను ఉపయోగించుకొని ఇంకా ఉన్నతంగా పారిశుద్ధ్య నిర్వహణ నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఎస్ఈ రహంతు జానీ, సచివాలయాల అదనపు కమిషనర్ హిమబిందు, వాసు బాబు, మలేరియా విభాగం డాక్టర్ జిజియా, వెటర్నరీ వైద్యులు మదన్మోహన్, శానిటరీ సూపర్వైజర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు సచివాలయ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

## మూడు పాఠశాలలను తనిఖీ చేసిన ఎంఈఓ

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** అనంతసాగరం మండలం ఉప్పలపాడు గ్రామంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను బుధవారం ఎంఈఓ 2 కాటంరెడ్డి ప్రభాకర్ రెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉప్పలపాడు ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో కలిసి ప్రార్థన హాజరయ్యారు. విద్యార్థుల వర్క్ బుక్ లను పరిశీలించారు. పదవ తరగతి విద్యార్థుల వంద రోజుల ప్రణాళిక స్టడీ అవర్స్ ను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.